RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక : 49 || హైదరాబాద్ || బుధవారం, మార్చి 05, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

### ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు..
### తెలంగాణ ప్రభుత్వానికి, ఈసీకి..

# సుప్రీం నోటీసులు

**ఫిరాయింపుల అంశంపై మార్చి 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశం**
**తదుపరి విచారణను మార్చి 25 కి వాయిదా**




**ఢిల్లీ:**

నేడు సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ జరిగింది. బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపుల అంశంపై మార్చి 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25 కి వాయిదా వేసింది. మంగళవారం మధ్యాహ్నం జరిగిన



## విశ్వసనీయ భాగస్వామిగా భారత్

- 'మన దేశానికి ఈ పని చేయగల సత్తా ఉంది
- మీ అందరూ (పరిశ్రమ) సత్తా ఉన్నవారు, ఇది మనకు మహత్తర అవకాశం
- ప్రపంచం అంచనాలను కేవలం ఒక వీక్షకునిగా మన పరిశ్రమ చూడరాదని కోరుకుంటున్నా
- ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా పరిశ్రమతో కలసి పని చేస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ

### రాష్ట్ర ప్రయోజనాలను

# కాపాడాలి

- తెలంగాణ రేషన్ కోటా పెంచండి:
- కేంద్రానికి సీఎం విజ్ఞప్తి
- 2014-15కి గాను సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లు విడుదల చేయాలి
- ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యం బకాయిలు రూ.343.27 కోట్లు విడుదల చేయండి
- సిఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలి
- కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ/ హైదరాబాద్**

ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును .



## ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకంపనలు

- ట్రంప్ సుంకాల దెబ్బకు కుదేలయిన అమెరికా మార్కెట్లు
- ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 10 శాతం ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా 20 శాతానికి పెంచడం తెలిసిందే.
- ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమ రవానాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే ఈ నిర్ణయం

# ప్రక్షాళన మొదలు

- ఆ నేతలకు మీనాక్షి నటరాజన్ వార్నింగ్
- నేటి నుంచి రాష్ట్రంలో పార్టీ పనితీరుపై పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష
- పార్టీ కోసం పనిచేసిన వారి వివరాలు తానే స్వయంగా తెప్పించుకుంటున్నానని చెప్పిన మీనాక్షి..
- ఇంఛార్జ్ వల్లే సమస్యలు వస్తే.. పదవి నుంచి తొలగిస్తామంటూ ఆమె ఖరాఖండిగా చెప్పేశారు.



**హైదరాబాద్**

సోషల్ మీడియా వేదికగా సొంత పార్టీ నేతలు విమర్శించుకోవద్దని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. ఆమె నేటి నుంచి రాష్ట్రంలో పార్టీ పనితీరుపై పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా చేపట్టారు. గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన మెదక్ లోక్‌సభ నియోజకవర్గ సమీక్ష నిర్వహించారు. పార్టీ అంతర్గత విషయాలు బయటకు మాట్లాడితే వేటు తప్పదంటూ మీనాక్షి నటరాజన్ హెచ్చరించారు. పార్టీ కోసం పనిచేసిన వారి వివరాలు తానే స్వయంగా తెప్పించుకుంటున్నానని చెప్పిన మీనాక్షి.. నియోజకవర్గ ఇంఛార్జ్‌లు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఇంఛార్జ్ వల్లే సమస్యలు వస్తే.. పదవి నుంచి తొలగిస్తామంటూ ఆమె ఖరాఖండిగా చెప్పేశారు. పటాన్ చెరువులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తమను ఇబ్బంది పెడుతున్నారన్న కాట శ్రీనివాస్ గౌడ్.. సమస్య పరిష్కారం కోసం కమిటీ వేసినా.. ఇప్పటి వరకు రిపోర్ట్ ఇవ్వలేదంటూ ఫిర్యాదు చేశారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలంటూ ఇంఛార్జ్‌ని-



### ఎకో టూరిజం పెద్ద ఎత్తున

# అభివృద్ధి చేయాలి

- సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు
- ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి
- శాశ్వత ప్రాతిపదికన పనులు మొదలు పెట్టండి
- టైగర్ రిజర్వ్ ప్రాంతాలకు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించాలి
- పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి
- గిరిజన రైతులు, అటవీశాఖ, ఉద్యాన శాఖల అధికారుల మధ్య సమన్వయానికి సంబంధిత శాఖలతో సమావేశం
- పనులు పెద్ద ఎత్తున చేపట్టండి, ఉపాధి హామీ పథకాన్ని వినియోగించండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండా



## పనిప్రదేశాల్లో పాలివ్వడాన్ని అవమానంగా చూడొద్దు

- మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను త్యజించాలని స్పష్టం
- పాలిచ్చే తల్లులకు తమ బిడ్డ సంరక్షణలో అది భాగమని, దాన్ని అందరూ గౌరవించాలి
- అది వారి హక్కు కూడా కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో, పనిప్రదేశాల్లో తల్లి బిడ్డకు పాలివ్వడాన్ని తప్పుపట్టొద్దు

# బీజేపీ ప్రభుత్వం మోసం

**ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీని తుక్కుగా అమ్మే కుట్ర**
**ఆదిలాబాద్ ఆయువుపట్టను బీజేపీ అమ్మేస్తుంది- కేటీఆర్**
**సిర్పూర్ పేపర్ మిల్లును కేసీఆర్ తెరిపించి నడిపిస్తున్నారు**
**మోడీ తలుచుకుంటే ఆదిలాబాద్ సిసిఐ తెరుచుకోదా?**



**హైదరాబాద్**

ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సిద్ధం కావడం దుర్మార్గమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు. సీసీఐని పునఃప్రారంభిస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, ఓట్లు దండుకున్న బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్ కింద అమ్మాలనుకోవడం ప్రజలను వంచించడమే అని విమర్శించారు. "బీజేపీ అంటే నమ్మకం కాదు... అమ్మకం" అని ఆరోపించారు. సీసీఐ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు, వారి ఆర్తనాదాలు కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల టౌన్‌షిప్, 48 మిలియన్ టన్నుల లైమ్‌స్టోన్ నిల్వలతో సకల వనరులు కలిగిన ఈ సంస్థను అంగడి సరుకుగా మార్చిన పాపం మోడీ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు. సిసిఐ కి చెందిన ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్క కట్టి ఆన్‌లైన్‌లో -

# సంపాదకీయం

## ధ్వంసానికి గురవుతున్న ప్రభుత్వ విద్య

గుజరాత్ పాఠశాలలకు సంబంధించి బిజెపి ప్రభుత్వం స్వయంగా అసెంబ్లీలో సమర్పించిన గణాంకాలపై చర్చించాల్సి వుంది. ఈ గణాంకాల ప్రకారం 1,606 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని తెలుస్తోంది. అంటే ఒకటి నుండి ఎనిమిదవ తరగతి వరకు విద్యార్థులకు అన్ని సబ్జెక్టులను ఒక్క ఉపాధ్యాయుడే బోధిస్తున్నారు. బోధనతో పాటు, పాఠశాల నిర్వహణ బాధ్యత కూడా ఆ ఉపాధ్యాయుడే చూడాలి. అక్కడ 2022లో ఏకోపాధ్యాయ పాఠశాలలు 700. ఇవి ఒక సంవత్సరంలోనే రెట్టింపు కంటే ఎక్కువ అయ్యాయి. గుజరాత్‌లో ప్రభుత్వ విద్య క్షీణతను అర్థం చేసుకోవడానికి ఈ గణాంకాలు చాలు. విద్యా రంగాన్ని అత్యంత వేగంగా పూర్తిగా ప్రైవేటీకరిస్తున్న రాష్ట్రం గుజరాత్. వరుస బిజెపి ప్రభుత్వాలు గవర్నమెంట్ పాఠశాలలను నాశనం చేస్తున్నాయి. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలను పణంగా పెడుతున్నాయి. లక్షలాది మంది పేదలకు నిలయమైన భారత్ లాంటి దేశంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడలేం. మన దేశంలో పెరుగుతున్న ఆర్థిక, సామాజిక అసమానతలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలలో ఒకటి-అందరికీ అత్యంత నాణ్యత, అనువైన సౌకర్యాలు కలిగిన విద్యావకాశాలను అందించడం. కానీ పైన చెప్పుకున్న అసమానతలు అత్యంత తీవ్రంగా పెరుగుతున్న గుజరాత్‌లో పాఠశాల విద్య ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గుజరాత్‌లోని పాఠశాలల్లో 19 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారిక రికార్డులు తెలియచేస్తున్నాయి. దేశంలోకెల్లా అతి తక్కువ సంఖ్యలో ఉపాధ్యాయ నియామకాలు జరుగుతున్న రాష్ట్రాల్లో గుజరాత్ ఒకటి. అందువల్ల, విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి దారుణంగా ఉంది. గుజరాత్ ప్రభుత్వం పాఠశాలల విలీనం పేరుతో 5,223 స్కూళ్లను మూసివేస్తున్నట్టు 2000 సంవత్సరంలో ప్రకటించింది. వారు దానిని వేగంగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ విద్యను గుజరాత్ ప్రభుత్వం పూర్తిగా వైదొలుగుతున్నదని ఈ సంకేతాలన్నీ తెలియ చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేసే 'అసర్ నివేదిక 2024' ప్రకారం, గ్రామీణ గుజరాత్‌లోని ప్రతి ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో ఒకదానికి నీటి కొరత ఉంది. పావు వంతు బడుల్లో మరుగుదొడ్లు లేవు. సగానికి పైగా పాఠశాలలకు విద్యుత్ లేదా కంప్యూటర్ సౌకర్యాలు లేవు. చాలా స్కూళ్లు సింగిల్ రూమ్ లేదా సురక్షితం కాని భవనాల్లో నడుస్తున్నాయి. ఇక విద్య నాణ్యత విషయానికి వస్తే ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. మూడవ తరగతి చదువుతున్న పిల్లల్లో డెబ్బై నాలుగు శాతం మందికి రాయడం రాదనే దిగ్భ్రాంతికరమైన గణాంకాలను కూడా ఆ నివేదిక తెలియచేస్తున్నది. ఐదవ తరగతికి చేరుకున్న విద్యార్థులలో 54 శాతం మంది, ఎనిమిదవ తరగతిలో 24 శాతం మంది విద్యార్థులకు రాయడం రాదు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉండటం వల్ల, గుజరాత్‌లోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ సంస్థలకు పంపవలసి వస్తోంది. గుజరాత్‌లో పదవ తరగతి కూడా పూర్తి చేయకుండానే పాఠశాలలను వదిలి వెళ్తున్న పిల్లల సంఖ్య ఆందోళనకరంగా ఉంది. 2014లో దాదాపు 17 లక్షల మంది విద్యార్థులు మొదటి తరగతిలో చేరారు. కానీ వారిలో 10 లక్షల 50 వేల మంది మాత్రమే పదవ తరగతికి చేరుకున్నారు. బిజెపి ప్రభుత్వం గుజరాత్‌ను 6.5 లక్షలకు పైగా పిల్లలు తమ పాఠశాల విద్యను కూడా పూర్తి చేయలేని రాష్ట్రంగా మార్చింది. మొదటి తరగతిలో చేరిన ముగ్గురు పిల్లలలో ఒకరు మాత్రమే కనీసం ప్లస్ టూ వరకు చదువుతున్నారు. గుజరాత్‌లో బడి మానేసిన పిల్లల రేటు జాతీయ సగటు కంటే చాలా ఎక్కువ. కానీ ఈ దయనీయమైన ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం కోల్పోయి తమ పిల్లలను ప్రైవేట్ విద్యా సంస్థల్లో చేర్పించేవారు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో చూద్దాం. ఇటీవల గుజరాత్‌లోని సూరత్‌లో ప్రైవేటు విద్యాసంస్థలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థిని ఫీజు చెల్లించలేక ఆత్మహత్య చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలో తమ కుమార్తెకు సగటు నాణ్యమైన విద్య కూడా లభించదని, తల్లిదండ్రులు ఆమెను ప్రైవేట్ పాఠశాలలో చేర్పించాల్సి వచ్చింది. రోజువారీ కార్మికులుగా, వారు తమ కుమార్తె ఫీజును సకాలంలో చెల్లించడానికి అవసరమైన డబ్బును ఏర్పాటు చేసుకోలేకపోయారు. కొద్ది నెలల క్రితం మరో విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడనే వార్తలు కూడా వెలువడ్డాయి. భారతదేశంలో అత్యల్ప వేతనాలు ఉన్న రాష్ట్రాలలో గుజరాత్ మొదటి స్థానంలో ఉందని కూడా గుర్తుంచుకోవాలి.

2022లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, కేరళలో ఒక భవన నిర్మాణ కార్మికుడు రోజుకు రూ.837 వేతనం సంపాదిస్తాడు. అయితే గుజరాత్‌లో ఇది కేవలం రూ.296 మాత్రమే. వ్యవసాయ, వ్యవసాయేతర ఉపాధి విషయంలో కూడా ఇదే పరిస్థితి. అంత తక్కువ ఆదాయం కలిగిన తల్లిదండ్రులకు, తమ పిల్లల స్కూల్ ఫీజులు భరించలేనంత ఎక్కువగా ఉన్నాయి. గుజరాత్‌లోని కాయకష్టం చేసుకుని బతికేవారు తమ పిల్లలను ప్రాథమిక సౌకర్యాలు లేని, అక్షరాలు కూడా నేర్పించలేని పాఠశాలలకు పంపడమా లేదా ఫీజులు చెల్లించలేని కారణంగా వారి పిల్లల చదువును ముగించడమా అనే రెండింటిలో ఒకదాన్ని ఎంచుకోవలసి వస్తున్నది.

# బట్టబయలవుతున్న యుఎస్ తీరు!

రష్యా భూతాన్ని చూపించి భయపెట్టి ఉక్రెయిన్ మెడలు వంచి అక్కడి ఖనిజసంపదను కొల్లగొట్టడానికి శాంతి చర్చల ముసుగులో అమెరికా చేసిన తొలి విడత భేటీ చివరకు బెడిసికొట్టింది. శాంతియుత దౌత్య చర్చలకు వేదికగా నిలిచే ఓవల్ కార్యాలయంలో శుక్రవారం చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలు ఒక్కసారి ఉలికిపాటు కలిగించాయి. భేటీలో మొదట కొంతసేపు సామరస్యంగా సాగినా, భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని జెలెన్ స్కీ ఒత్తిడి చేయడం అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులకు నచ్చలేదు. వారి దృష్టిలో పుతిన్ నియంతకాదని, జెలెన్‌స్కీయే నియంత అన్న అభిప్రాయం నాటుకుంది. తరువాత శాంతి చర్చలకు సంబంధించి తాము చేసిన ప్రతిపాదనలను అంగీకరించాలని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ డిమాండ్ చేసిన తరువాతనే చర్చలు వేడెక్కడం ప్రారంభించాయి. భేటీ మొదట్లో ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరా కొనసాగిస్తామని, అయితే ఆయుధాల సరఫరా కన్నా యుద్ధాన్ని ముగింప చేయడానికి, ఇతర అంశాలపై దృష్టి కేంద్రీకరించడానికే ప్రయత్నిస్తున్నామని ట్రంప్ వెల్లడించినా భేటీ బెడిసికొట్టిన తరువాత ఆ ఆలోచనలు మారుతున్నట్టు కనిపిస్తోంది. ఉక్రెయిన్ అస్తిత్వానికి భంగం కలిగించే అమెరికా ఆంక్షలకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఎక్కడా రాజీపడలేదు. ఓవల్ ఆఫీసులో అమెరికా అధ్యక్షుడు, మరో దేశాధ్యక్షుడి మధ్య జరిగిన అతిపెద్ద వాగ్వాదం ఇదే కావడం విశేషం. ఈ చర్చల తీరు పరిశీలిస్తే ఉక్రెయిన్, రష్యాల మధ్య వైరాన్ని మాపడానికి మధ్యవర్తిత్వం వహించే అగ్రరాజ్యం ఏకపక్షంగా రష్యాకే వత్తాసు పలుకుతూ ఉక్రెయిన్‌ను బెదిరించడం, హెచ్చరించడం కనిపించింది. అయితే ట్రంప్ హెచ్చరికలకు ఏమాత్రం బెదరకుండా జెలెన్ స్కీ గట్టిగానే సమాధానం ఇచ్చారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఓ హంతకుడని, ఆయనతో రాజీపడే ప్రసక్తే లేదని జెలెన్ స్కీ నిర్భయంగా చెప్పారు.అయితే జెలెన్ స్కీ వాదనకు అవకాశం సరిగ్గా ఇవ్వలేదు. ఆయనపై ఎదురు దాడి కనిపించింది. ఉక్రెయిన్‌కు అమెరికా చేసిన సాయానికి కూడా కృతజ్ఞతలు చెప్పడం లేదని జెలెన్ స్కీపై అమెరికా నేతలు ఆక్షేపించారు. వాస్తవాలను పరిశీలిస్తే 2022 నుంచి రష్యాతో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అమెరికా తమకు సాయం చేస్తున్నందుకు కనీసం 33 సార్లయినా అమెరికాకు, ఇదివరకటి అధ్యక్షుడు జో బైడెన్‌కు కృతజ్ఞతలు తెలిపిన సంఘటనలు ఉన్నాయి. అవన్నీ పరిగణనలోకి తీసుకోకుండా ట్రంప్ ప్రభుత్వం ఏదో ఒకసాకు చూపించి జెలెన్ స్కీని అవమానించడమే అన్నట్టు ఈ భేటీ సాగింది. భేటీ నుంచి మధ్యలోనే జెలెన్ స్కీ బయటకు వెళ్లిపోయారు. అర్ధాంతరంగా భేటీ ముగిసాక జెలెన్ స్కీ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్‌నకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.

ట్రంప్, పుతిన్ మధ్య సంబంధం పైనా జెలెన్ స్కీ స్పందిస్తూ ట్రంప్ తటస్థంగా ఉండాలని, తమ వైపే ఉండాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. అమెరికా సాయం లేనిదే రష్యా సైన్యాలను ఢీకొనడం సాధ్యం కాదన్న అభిప్రాయంతో ఉన్నారు. కానీ ట్రంప్ మాత్రం జెలెన్ స్కీపై వ్యతిరేక భావంతోనే ఉన్నారు. శాంతి చర్చలకు జెలెన్ స్కీ తిరిగి వచ్చినప్పటికీ అందుకు తాను సిద్ధంగా లేనని, పైగా జెలెన్ స్కీ శాంతిని కోరుకోకుండా మరేదో ఆశిస్తున్నారని ట్రంప్ తెలిపారు. ఈ భేటీ అర్ధాంతరంగా ముగిసిపోవడాన్ని రష్యా ఎద్దేవా చేసింది. అమెరికా పట్ల అమర్యాదగా ఉన్న ఉక్రెయిన్‌కు ఈ పరిణామం గట్టిదెబ్బ అని, జెలెన్ స్కీకి ఇలా జరగాల్సిందే అని దుయ్యబట్టింది. శుక్రవారం నాటి భేటీ తరువాత ఐరోపా దేశాల్లో ప్రకంపనలు కనిపించాయి. ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ తదితర ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌కు తమ అండదండలను పునరుద్ఘాటించాయి.ఐరోపా దేశాలకు, అమెరికాకు మధ్య కొనసాగుతున్న అట్లాంటిక్ కూటమి విషయంలో అమెరికా రష్యా మైత్రి వల్ల వివాదాస్పద పరిస్థితి ఏర్పడవచ్చని, అందుకనే ఐరోపా దేశాలన్నీ ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే విషయంలో సమైక్యంగా, పటిష్ఠంగా ఉండాలని ఐరోపా యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కజా కల్లాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పుడు స్వేచ్ఛా ప్రపంచానికి కొత్త నాయకత్వం అవసరమని ఆమె పిలుపునిచ్చారు. ఐరోపా యూనియన్ దీన్ని ఒక సవాలుగా తీసుకోవాలని హెచ్చరించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో భవితవ్యంపై చర్చించడానికి లండన్‌లో ఐరోపా దేశాల నాయకులు సమావేశం అవుతున్నారు. ఇదే విధంగా ప్రత్యేక ఐరోపా సదస్సు కూడా మార్చి 6న యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా నేతృత్వంలో ఏర్పాటవుతోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి భరోసా ఇస్తూ యూరోపియన్ నేతలు సందేశాలు పంపిస్తున్నారు. 'మీరు ఒంటరివారు కాదు, మీ వెంట మేం ఉన్నాం' అని పోలేండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ వెల్లడించారు. జర్మనీ, ఇటలీ, స్వీడన్, న్యూజిల్యాండ్ ఈ విధంగా ఐరోపా దేశాలన్నీ తమ ఎక్స్ ద్వారా సందేశాలు పంపించడం విశేషం. దీనికి జెలెన్ స్కీ స్పందిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా బైడెన్ ప్రభుత్వ కాలంలో ఉక్రెయిన్‌కు బిలియన్ల డాలర్ల కొద్దీ ఆర్థికసాయం అందించడానికి, అలాగే నౌకల ద్వారా ఆయుధాలను సరఫరా చేయడానికి తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు రద్దయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఉక్రెయిన్ రాజకీయ విశ్లేషకులు వొలొడిమీర్ ఫెసెంకో తన అభిప్రాయం వెల్లడించడం గమనార్హం.

# తిరోగమనంలో తరిస్తున్నామా?

జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్ (అలహాబాద్)లో మహా కుంభమేళా, ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవం జరిగింది. మీడియా దేనికి ఎంత ప్రచారమిచ్చింది? కుంభమేళాకు ఇచ్చిన ప్రచారంలో వెయ్యో వంతైనా శాస్త్ర విజ్ఞానం, మూఢవిశ్వాసాలు సంబంధిత లాభనష్టాల గురించి పాఠకులు, వీక్షకులకు చెప్పిందా? కుంభమేళా స్నానాలకు- ప్రవచనాలకు ఎక్కడలేని ప్రాధాన్యత ఇచ్చారు. ప్రభుత్వం చెబుతున్నదాని ప్రకారం 66 కోట్ల మంది గంగ, యమున, అంతర్వాహిని అని చెబుతున్న సరస్వతి నది త్రివేణీ సంగమంలో మునకలేసి స్నానాలు చేశారు. అమెరికా చాట్ జిపిటి, చైనా డీప్ సీక్‌లో మునిగి తేలుతుంటే మనం గంగలో మునకలేస్తున్నాం. మన వారు డీప్ సీక్ రూపొందించలేక పోవటానికి మన దేశాన్ని విదేశీ పాలకులు ఆక్రమించుకోవటమేనంటూ ఆర్ఎస్ ఎస్ పత్రిక ఆర్గనైజర్‌లో మత కోణాన్ని జోడించి విశ్లేషణ చేశారు. వేదాల్లోనే అన్నీ ఉన్నాయష అని లొట్టలు వేసుకుంటూ చెబుతారు. గత పది సంవత్సరాలుగా పురాణాల్లో చెప్పిన పుక్కిటి కబుర్లను వల్లె వేస్తున్నారు. మన దేశంలో ఎప్పుడో అవయవ మార్పిడి జరిగిందనటానికి వినాయకుడికి ఏనుగు తొండం అమర్చటమనీ, కృత్రిమ గర్భం ద్వారా జన్మించిన పిల్లలకు ఉదాహరణ కౌరవులనీ, ఎంత మంది ఎక్కినా ఒకరికి చోటుండే పుష్పక విమానాలను రూపొందించారని కాకమ్మ కబుర్లు చెబుతున్నారు తప్ప వేదాల్లో ఉన్నవాటిని వెలికి తీసింది లేదు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని మన రాజ్యాంగం నిర్దేశించగా దానికి విరుద్ధంగా సిలబస్ నుంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించారు. మనుషులు బ్రహ్మ ముఖం, కాళ్లు చేతులు, ఇతర భాగాల నుంచి పుట్టారని టీచర్లు చెప్పాలన్నమాట. ఎలాంటి వారి చేతుల్లో చిక్కుకున్నాం! రాజ్యాంగాన్ని దెబ్బ తీయటం అంటే ఇదే. ఇలాంటి పాలకులు సైన్సు గురించి జనానికి ఎందుకు బోధిస్తారు? పరిశోధనలకు నిధులు ఎందుకు కేటాయిస్తారు? నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రిసర్చ్ ఫౌండేషన్ ఏర్పాటు చేయాలని 2005లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు జాతీయ సైన్సు సలహా మండలి సిఫార్సు చేసింది. 2008లో ఆమోదం తెలిపారు. ఆ మేరకు ఒక చట్టాన్ని చేశారు. తరువాత మోడీ సర్కార్ అనుసంధాన్ నేషనల్ రిసర్చ్ ఫౌండేషన్ (ఎన్.ఆర్.ఎఫ్) పేరుతో 2023లో ఒక చట్టాన్ని తెచ్చింది. అంతకు ముందు ఎన్ని కబుర్లు చెప్పినా ఇక చూడండి అంటూ 2023 నుంచి 2028 కాలంలో 50 వేల కోట్ల రూపాయలతో పరిశోధనలు చేపడతామని చెప్పారు. ఈ మొత్తాన్ని సమీకరించేందుకు ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. 70 శాతం నిధులు ప్రైవేట్ రంగం నుంచి సేకరిస్తామన్నారు. దీనికి ప్రధాన మంత్రే అధ్యక్షత వహిస్తారు. త్వరలో దేశాన్ని అమెరికా, చైనాల సరసన నిలబెడతామంటున్నారు. మహానుభావులు ఊరికే కబుర్లు చెప్పకూడదు కదా! ఆ స్థాయికి చేరటానికి ఒక మార్గం పరిశోధనా రంగానికి పెద్ద మొత్తంలో కేటాయించాలి. ప్రపంచంలో ఈ కేటాయింపు జిడిపిలో సగటున రెండు శాతం ఉంది. మన దేశంలో 2009-10లో గరిష్టంగా 0.82 శాతం ఉండగా అది మోడీ అధికారానికి వచ్చేనాటికి 0.7 శాతానికి తరువాత 2024-25 ఆర్థిక సర్వే పేర్కొన్నదాని ప్రకారం 0.64 శాతానికి దిగజారింది. ఎన్.ఆర్.ఎఫ్ ద్వారా ఐదేళ్లలో ఏడాదికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా 2023-24లో రూ.2,000 కోట్లు కేటాయించి తరువాత దాన్ని కేవలం రూ.258.6 కోట్లకు సవరించారు. వీరు దేశాన్ని ఉద్ధరిస్తారు, యువ పరిశోధకులను ప్రోత్సహిస్తారని ఆశించి భజన చేయాలి.చైనాను త్వరలో అధిగమిస్తామని, ప్రపంచ వస్తు ఉత్పత్తిదారుగా మారతామని కొంత మంది చెబుతుంటారు. మంచిదే, కానీ ఆచరణ ఏమిటన్నది ప్రశ్న.1990 దశకంలో భారత్-చైనా రెండూ కూడా పరిశోధనలకు జిడిపిలో కేటాయించిన మొత్తం 0.7 శాతమే. కానీ నేడు చైనా 2024లో 2.68 శాతం ఖర్చు చేసింది. 2025-26 మన కేంద్ర బడ్జెట్ డాలర్లలో 584 బిలియన్లు కాగా 2024లో చైనా ఒక్క పరిశోధనకు ఖర్చు చేసిన మొత్తమే 496 బిలియన్ డాలర్లు. అర్థం అవుతోందా! కేంద్ర ప్రభుత్వం 2024 నవంబరు 29న పార్లమెంటులో వెల్లడించిన సమాచారం ప్రకారం పది సంవత్సరాలలో మన పరిశోధన ఖర్చు జిడిపిలో 0.6-0.7 శాతం మధ్య ఉండగా ఇజ్రాయిల్ 5.4, అమెరికా 3.5 శాతాల చొప్పున ఖర్చు చేస్తున్నాయి. మా తాతలు నేతులు తాగారు. కావాలంటే మా మూతులు వాసన చూడండి అన్నట్లు కబుర్లు చెబితే దేశం ముందుకు పోదు. అన్నీ నెహ్రూయే చేశారు అని చెప్పే పెద్దలు పరిశోధనకు నిధులు పెంచకుండా ఎవరు అడ్డుకున్నారు?

పోనీ మన దేశం పరిశోధనలకు దూరంగా ఉందా అంటే లేదు. గోమూత్రంలో బంగారం ఎంతుంది, పేడలో ఏముంది అంటూ శోధిస్తున్నారు. సంఘపరివార్ భావజాలానికి అనుగుణంగా ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు జన్యు పరిశోధనలు చేసి దేశంలో ఉన్న జనాభాలో 'శుద్ధమైన జాతి' ఏదో తేల్చేందుకు 2022లో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ నిధులు ఇస్తున్నదనే వార్తలు వచ్చాయి. ఇది ప్రమాదకరమని, విరమించాలని జన్యుశాస్త్ర నిపుణులు, చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలు 120 మంది నాడు కేంద్రానికి లేఖ రాశారు. జన్యు చరిత్రను తెలుసుకోవటం అనే కారణాన్ని ప్రభుత్వం చెప్పింది. వివిధ ప్రజా సమూహాల నుంచి గతంలో డిఎన్ఏలను సేకరించి చేసిన విశ్లేషణ ప్రకారం అనేకవాటి సమ్మిళితం అని తేలింది. ఫలానా జన్యువులు ఉన్నవారు పరిశుద్ధులు అంటే మిగతావారిని అవమానించే తీర్పు తప్ప సైన్సు కాదు. ఇలాంటి గురువుల శిష్యులు చేస్తున్నదేమిటి? సంఘపరివార్ ఏర్పాటు చేసిన అనేక సంస్థలలో ఆరోగ్యభారతి ఒకటి. అది గర్భ విజ్ఞాన సంస్కార్ పేరుతో ఒక ప్రాజెక్టు నడుపుతున్నది. ఆజానుబాహులు, మంచి రంగు, రూపుతో ఉండే పిల్లలను పుట్టిస్తామని అబద్ధాలు చెప్పుకుంది. గుజరాత్‌లో మొదలెట్టి దేశమంతటా దీన్ని విస్తరించేందుకు తలపెట్టారు. అనేక చోట్ల ఈ మేరకు సభలు, సమావేశాలు కూడా నిర్వహిస్తుంటారు. జర్మన్ హిట్లర్ ఆర్య జాతి ఉత్తమమైనదని చెప్పినట్లుగానే ఉత్తమ హిందూజాతిని, హిందూ దేశభక్తులను రూపొందించేందుకు ఈ ప్రయత్నాలని జనాలను నమ్మిస్తున్నారు. జర్మన్ కాని సైన్సు పుస్తకాలను 1933లో నాజీలు తగులబెట్టారు. వాటిలో నాజీల భావజాలానికి వ్యతిరేకంగా ఉన్నవాటితో పాటు యూదు రచయితలు రాసినవి ఉన్నాయి. మన దేశంలో అలాంటి ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల నెల్లూరులో సింహపురి పుస్తక మహోత్సవంపై దాడి చేయడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. అక్కడున్న ప్రజలే వారిని తిప్పికొట్టారు. తిరుపతి పుస్తక మహోత్సవంలో కాషాయ మూకలు దాడులకు పాల్పడ్డాయి. అలాగే విశాలాంధ్ర స్టాల్ మీద దాడి చేశారు.

చాలా సంవత్సరాల క్రితం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రం మీద దాడి చేశారు. చరిత్రలో యంత్ర విధ్వంసకుల గురించి చదివాం. కొన్నింటిని నాశనం చేస్తే తరువాత వేలాది యంత్రాలు వచ్చాయి, వస్తాయి. అలాగే పుస్తకాలను అడ్డుకుంటే భావజాల వ్యాప్తి ఆగుతుందా? పురాతన తక్షశిల విద్యాకేంద్రాన్ని ధ్వంసం చేసినంత మాత్రాన మన దేశంలో భావజాల వ్యాప్తి ఆగిందా! అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపాలని చూసే బాపతు గురించి వేరే చెప్పాలా? ఇలాంటి వారు అజ్ఞానాన్ని తప్ప విజ్ఞాన శాస్త్రాలను ప్రోత్సహిస్తారా? పరిశోధన, అభివృద్ధికి నిధులు కేటాయిస్తారా? దేశాన్ని మధ్యయుగాల నాటికి తప్ప ముందుకు తీసుకుపోతారా ?

## అసమాన ప్రతిభాశాలి వెంకటసుబ్బన్న

కడప వెంకటసుబ్బన్న. తెలుగు సాహిత్యంలో అసమాన ప్రతిభాశాలి. అవధాన ప్రక్రియలో అందె వేసిన చేయి. సహస్రాధిక అవధాన కార్యక్రమ నిర్వహణా దురందరులు. అవధానాలు మాత్రమే కాక, పురాణ ప్రబంధాలను అలవోకగా రచించిన సవ్యసాచి. సి.వి. సుబ్బన్న.(కడప వెంకటసుబ్బన్న) అద్భుతమైన ప్రతిభ, అనన్యసామాన్యమైన వ్యుత్పత్తి, అసాధారణమైన అభ్యాసం కలిగిన శతావధాని. వర్ణన, సమస్యాపూరణం, వ్యస్తాక్షరి, న్యస్తాక్షరి, నిషేధాక్షరి మొదలైనా ఏ అంశాన్నయినా అలవోకగా నిర్వహించగలిగిన సరస్వతీ పుత్రుడు. వెయ్యికి పైగా అవధానాలు నిర్వహించిన ఘనత ఆయనదే. సుబ్బన్న కడప జిల్లా ప్రొద్దుటూరు లో నవంబరు 12 , 1929 న కడప రంగమ్మ చెన్నప్ప దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ప్రొద్దుటూరులో, సెకండరీ విద్య అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూలులో, ఇంటర్మీడియట్ మదనపల్లి అనిబిసెంట్ కళాశాలలో జరిగింది. తరువాత డిగ్రీ, ఎం.ఎ. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి పూర్తి చేశారు. కె.సుబ్బ రామప్ప పర్యవేక్షణలో అవధాన విద్య అనే విషయం పై పరిశోధనచేసి మైసూరు విశ్వవిద్యాలయం నుండి 1981లో పి.హెచ్.డి పట్టాను పొందారు. అదే సంవత్సరం అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేటుతో ఆయనను సత్కరించారు. ఆంధ్ర దేశాన్ని అవధానాలతో ఉర్రూతలూపి, పద్యాన్ని పశువుల కాపరి దాకా తీసుకుపోయిన తిరుపతి వేంకటకవులు గ్రంథాలు రచించి తమ పద్యావిద్యా ప్రతిభను ప్రదర్శించినట్లే, సి.వి. సుబ్బన్న శతావధాని కూడా శతానేక అవధానాలు చేసి పదికి పైగా పద్య గ్రంథాలు రచించారు. సుబ్బన్న అనేక ప్రాంతాల్లో చేసిన అవధానాల్ని క్రోడీకరించి మూడు సంపుటాలుగా ముద్రించారు. ఆమూడింటిని కలిపి శతావధాన ప్రబంధం త్రిపుటిః పేరుతో బృహద్గ్రంథాన్ని ప్రచురించారు. శ్రీ భద్రాచల రామదాస ప్రబంధం, దివ్యలోచన ప్రబంధం (ధనుర్దాసు) భోజకువింద చరిత్రము, గోపవధూ కైవల్యము, త్రివేణి, దుర్భిక్షము, పల్లెపదాలు, కళావాహిని, తీయని త్రోవ, నైవేద్యము, అష్టావక్రుడు, పురందరదాసు, కుంతి, చెంచులక్ష్మి (నాటకం), శ్రీ వీరాంజనేయ శతకం, శ్రీకృష్ణశతకం, శ్రీ రామలింగేశ్వర శతకం, శ్రీ వేంకటేశ్వర శతకం అనే గ్రంథాల్ని రచించి ప్రచురించారు. అవధాన విద్యను గూర్చి ఆయన రచించిన సిద్ధాంత గ్రంథాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు ముద్రించారు. 'శ్రీ వ్యాసవిలాస ప్రబంధము'ను డాఎసి.వి.సుబ్బన్న 2004లో మొదటి ముద్రణగా వెలువరించారు. తర్వాతి సంవత్సరమే ఇది రెండవ ముద్రణకు నోచుకొని, అశేష ప్రజాదరణ పొందింది.

అష్టాదశ పురాణాల రచనయే గాకుండా పంచమ వేదమైన భారత రచనకు నడుం బిగించి, మహావిష్ణువు అవతారమైన వ్యాసుని జీవిత పూర్వాపరాలను ప్రబంధంగా రచించడం ద్వారా ప్రతిభ తేట తెల్ల మయింది. శ్రీ వ్యాసవిలాస ప్రబంధము'లో ఏడుఆశ్వాసాలలో... ప్రతి ఆశ్వాసంలోనూ కథను సక్రమంగా నడిపించటానికి, ఆయా సన్నివేశాలకు ప్రత్యేక శీర్షికలుంచటం, అరుంధతీ పాణి గ్రహణంతో ప్రథమాశ్వాసం ప్రారంభమై, తర్వాత పరాశరజననం, వసురాజు, శుక్తిమతి మత్స్యగంధి వృత్తాంతాలు, సద్యోగర్భంలో వ్యాసుడు మత్స్యగంధికి పరాశరునికి జన్మించటం, శంతనుడు గాంగేయుని భీష్మ ప్రతిజ్ఞ తదితర అంశాలను మూలాన్ని విభేదించకుండా రాయడం అద్భుత రచనా సృష్టికి, సామర్థ్యానికి తార్కాణం.

# అసలుని విస్మరించ వద్దు

ఒకసారి నా శ్రీమతి బజారు నుంచి ఏదో తెమ్మని చెప్తే, సంచి పట్టుకుని బయల్దేరాను. మార్గ మధ్యంలో ఏదో దుకాణం కనిపించింది. దుకాణంలోకి దూరాను. దుకాణదారులు తగ్గింపు ఉన్న కొన్ని సామాన్ల ప్రకటనలు వినియోగదారుల దృష్టిని ఆకర్షించినట్టు పెట్టారు. ఇది కొనాలా, అది కొనాలా అని మనసులో తర్జన భర్జనలు జరుపుకొని ఏవేవో కొనుక్కుని ఇంటికి చేరాను. ఇంటికి చేరినాక, ఆవిడ అడిగినంత వరకు గుర్తుకు రాలేదు నేను అసలు ఏమి కొందామని బయల్దేరానో అది. నేను అసలు అది కొనకుండా మిగతావి కొనుక్కుని వచ్చేసాను. అలాగే జరుగుతూ ఉంటుంది చాలా సార్లు. ఏదో పని చేస్తుంటాను. హఠాత్తుగా ఏదో గుర్తుకు వస్తుంది. అన్నింటికి పరిష్కారం మనకి ఉందిగా అంతర్జాలం. దానిలోకి తల పంకించి చూస్తాను. ఏదో కనిపిస్తుంది. కుతూహలంతో ఆ విషయం తెరుస్తాను. అది ఇంకో దగ్గరకి తీసుకెళ్తుంది. అక్కడి నుంచి ఇంకో దగ్గరికి. అలా అలా ఎక్కడెక్కడికో వెళ్లి అసలు మనం బయల్దేరిన విషయం అసలు తెలుసుకోకుండా తిరిగి వచ్చేస్తాము ఈ భువనానికి. నేను కొంతకాలం ఒక విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా పని చేశాను. అక్కడ ఉపాధ్యాయ దినోత్సవానికి ప్రాధాన్యత నిచ్చి ఆ దినమంతా వేడుకలు జరుపుతారు. ప్రముఖులని పిలిచి వారిచే ఉద్బోధనలు చేయిస్తారు - విద్యార్థులకి , ఉపాధ్యాయులకి. ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతులు, ప్రమాణ పత్రాలు ప్రదానం చేస్తారు. విద్యార్థులు కూడా సంబరాలు చేస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆటలు ఆడిస్తారు. దినమంతా ఈ కార్యక్రమాలతోనే గడిచిపోతుంది. నాకెందుకో ఈ కార్యక్రమాలంటే ఆసక్తి తక్కువ. సమయం వృథా అన్పిస్తుంది. ఏదైనా బ్రతికి ఉన్న, లేదా మరణించిన నాయకుడు లేదా వ్యక్తి అంటే అభిమానం, గౌరవం ఉంటె వారు నడిచిన ఆదర్శాల మార్గంలో నడిచి వారి ఆత్మకు ఆనందం కలిగించాలి అంతే గాని ఊకదంపుడు ఉపన్యాసాలు వలన ఏమి జరుగుతుందని నా అభిప్రాయం. ఇటువంటి కార్యక్రమాలకు దూరంగా ఉంటూ నా కర్తవ్య పాలన చేయడం నాకు ఇష్టం. నా నిరాసక్తత గమనించిన కళాశాల వారు కూడా నన్ను ఈ కార్యక్రమాలలో పాల్గొనమని నిర్బంధించ లేదు. నేను ఈ కార్యక్రమాలకి వ్యతిరేకం కాదు. నిజాయితీ లేని ప్రసంగాలకు, క్రియలకు వ్యతిరేకం. మనసు ఒప్పుకోదు. అటువంటి కార్యక్రమాలలో ఉండాలంటే ముళ్ళు మీద కూర్చున్నట్టు భావిస్తాను. మొత్తానికి నా గదిలో కూర్చుని నా పని ఏదో చేసుకుంటున్నాను. సంబరాలు, కార్యక్రమాలు మొదలయ్యాయి. వాటిని గుర్తు చేస్తూ సందేశాలు వస్తున్నాయి. నేను నా పనిలో నిమగ్నమయి ఉన్నాను. ఇంతలో మా కళాశాలకు చెందిన విద్యార్థి ఒకడు వచ్చెను. అతనిని ఇంతకూ ముందు నేనెప్పుడూ చూడలేదు. నన్ను కార్యక్రమానికి పిలవడానికి వచ్చాడు. చాలా గౌరవ పూర్వకంగా, ప్రేమతో నన్ను రమ్మని పిలిచెను. నాకు కదలక తప్ప లేదు. అతని గౌరవానికి, ప్రేమకి ముచ్చట పడ్డాను. నవ్వుతూ అడిగాను యధాలాపంగా ఏదో ఒకటి మాట్లాడాలిగదా అన్నట్టు - ఇంతకీ ఈ ఉపాధ్యాయ దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నామో తెలుసా అని. అతను చెప్పాడు - "నెహ్రూ పుట్టిన రోజు అని సార్ ". నేను అతనిని సవరించాను కార్యక్రమ స్థలం వైపు నడుస్తూ. సిగ్గు పడ్డాడు, నేను సర్ది చెప్పాను "సిగ్గ పడవలసిన విషయం లేదు. తప్పులు అందరూ చేస్తారు, నేను కూడా చేస్తాను. తప్పులు సరిదిద్దుకుంటూ ముందుకు పోవడమే మనం చేయగలిగేది, చేయ వలసినది" అతను నేను ఎదురైనప్పుడల్లా గౌరవంగా అభివాదం చేస్తుండేవాడు ఆ కళాశాలలో నేను పని చేసినంత కాలం, నేను కాలక్రమంలో ఆ విద్యాసంస్థను విడిచి నా సొంత ఆలోచనలతో విద్యా కార్యక్రమాలు చేస్తున్నాను.

ఉల్లాసకరమైన చాతుర్యపు వివేకపు భాషితాలు

జీవితం అంటే డబ్బు కాదు, తల్లిదండ్రులు కాదు, తోబుట్టువులు కాదు, స్నేహితులు, బంధువులు కాదు, తెలివితేటలు కాదు, మంచితనం కాదు, శాంతం కాదు, కోపం కాదు, సోమరితనం కాదు, పరిశ్రమ కాదు. ఇవన్నీ ఎంతెంత కావాలో, అంతంత, ఎప్పుడెప్పుడు కావాలో అంతంత. మంచి ఉపాధ్యాయుడు విద్యార్థికి నేర్చుకోవడం వ్యసనంగా మారుస్తాడు. మంచి విద్యార్థి బోధనను ఆహ్లాదకరంగా మారుస్తాడు. సీతా రామ రాజు సనపల చదివినవి నేను చనిపోయినప్పుడు, నిద్రలో ప్రశాంతంగా మరణించిన మా తాతయ్యలా చనిపోవాలనుకుంటున్నాను. అతను నడుపుతున్న కారులోని ప్రయాణికులందరిలాగా కేకలు వేస్తూ కాదువిజ్ఞానం అంటే టొమాటో అన్నది పండు అని తెలుసుకోవడం. జ్ఞానం అంటే ఫ్రూట్ సలాడ్‌లో దాన్ని పెట్టకూడదని తెలుసుకోవడం. మీ కుటుంబ వృక్షాన్ని చూసేందుకు మీ డబ్బును ఎందుకు వృథా చేస్తారు? రాజకీయాల్లోకి వెళ్లండి, మీ ప్రత్యర్థి మీ కోసం చేస్తారు.ఒక వ్యక్తి తన తండ్రి తెలివైనవాడని, మంచివాడని గ్రహించే సమయానికి, అతన్ని అవివేకిగా, చెడువాడిగా భావించే కొడుకును కలిగి ఉంటాడు.తమకు అన్నీ తెలుసు అనుకునేవాళ్లు మనలా అన్ని తెలిసిన వాళ్లకు చాలా చిరాకు కలిగిస్తారు .

ఏదైనా తప్పు జరిగినప్పుడు నవ్వే మనిషి ఆ తప్పును ఎవరిపై మోపాలో నిర్ణయించేసుకున్నాడు నిరాశావాది నుండి ఎల్లప్పుడూ డబ్బు తీసుకోకండి. అతను తిరిగి ఆశించడు.

సీతా రామ రాజు సనపల

# 54 వ జాతీయ భద్రతా వారోత్సవాలు భద్రత జెండా ఆవిష్కరణ




కాసిపేట మార్చ్ 4 (వుదయం విలేకరి) దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో 54 వ జాతీయ భద్రతా దినోత్సవ సంధర్భంగా యూనిట్ హెడ్ భాలగిరిధర్ భద్రతా జెండా ఆవిష్కరించి భద్రతా వారోత్సవాలకు ప్రారంబించారు. ఈ సందర్భంగా యూనిట్ హెడ్ బాలగిరిధర్ మాట్లాడుతూ "దేశ అభివృద్ధికి భద్రతా శ్రేయస్సు కీలకం" అని అందరూ భద్రతా నియమ నిబంధనలను తప్పక పాటించాలి అని గుర్తు చేశారు. భద్రతా వారోత్సవాలను పురస్కరించుకోని . డి ఎ వి పాఠశాల విద్యార్థులకు, ఉద్యోగులకు కార్మికులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ , ఉపాధ్యాయులు ఓరియంట్ సిమెంట్ భద్రతా అధికారులు పాల్గొనగా నేటి నుండి ఈ నెల 10 వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు ఇతర భద్రతా పోటీలు జరుపుతామని ఓరియంట్ సిమెంట్ భద్రతా అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కంపనీ సీనియర్ జీయం ఆనంద్ కులకర్ణీ డిపార్ట్మెంటల్ హెడ్స్, స్టాఫ్, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు

# సత్తుపల్లిలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు అరెస్ట్



సత్తుపల్లి ,మార్చి,04 (వుదయం నిధి) అక్రమ అరెస్టులతో అంగన్వాడీ ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు నర్వేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం హైదారాబాద్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో ఐసీడీఎస్ డైరెక్టర్ దివ్య కు మినీ టీచర్స్ ను గత ప్రభుత్వం మెయిన్ టీచర్స్ గా గుర్తించి వేతనాలు ఇచ్చిందని,రేవంత్ రెడ్డి సర్కారు అధికారంలోకి వచ్చాక కూడా రెండు నెలలు టీచర్ వేతనాలు మినీ టీచర్స్ కు ఇచ్చి మరలా యూ టర్న్ తీసుకొని గత ఏడు నెలలుగా హెల్పర్ వేతనం ఇస్తూ మీని అంగన్వాడీలకు అన్యాయం చేస్తుందని తిరిగి పూర్తి వేతనం ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ తలపెట్టిందని తెలిపారు. అట్టి పోరాటానికి హైదారాబాద్ వెళ్లకుండా అంగన్వాడీ యూనియన్ నేతలను పోలీసుల ద్వారా అడ్డుకొని అక్రమ అరెస్టులు చేయించడం దుర్మార్గమని,మినీ టీచర్స్ కు మెయిన్ టీచర్స్ వేతనం ఇవ్వాలనీ, హెల్పర్ వేతనం ఇచ్చిన కాలానికి సంబంధించిన వేతనాన్ని ఏ రియర్స్ రూపంలో ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం సత్తుపల్లి పోలీసులు అంగన్వాడీలను అరెస్టు చేయడం సరికాదని మల్లూరు ఖండించారు. అరెస్టు అయిన వారిలో పి. ఉదయశ్రీ,నాగేంద్ర,రామేశ్వరి,నాగలక్ష్మి లు వున్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న మైనింగ్ అధికారి



బెల్లంపల్లి, మార్చి04 (వుదయం ప్రతినిధి)కన్నెపల్లి మండలం టేకులపల్లి నుండి తాండూరు మండలం అచ్చులపూర్ కు అక్రమంగా ఇసుక తరలిస్తున్నరని నమ్మదగిన సమాచారం మేరకు ట్రాక్టర్ను పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు జిల్లా మైనింగ్ అధికారి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

# డప్పు ర్యాలీని విజయవంతం చేయాలి.!

## – రాష్ట్ర కార్యదర్శి శంకర్ మాదిగ



హనుమకొండ, మార్చి 04(వుదయం జిల్లా ప్రతినిధి) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజున సాయంత్రం ఐదు గంటలకు హనుమకొండ కలెక్టరేట్ నుండి విద్యుత్ భవన్ వరకు హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీకి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ విచ్చేయనున్నారు. మాదిగ రక్త బంధువులు డప్పు కళాకారులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా డప్పు ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ భవిష్యత్తు కార్యచరణ, ఎస్సీ ఎ బి సి డి ల వర్గీకరణ అంశంపై కీలక నిర్ణయాలను భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ, మండల కమిటీ నాయకులు డప్పు కళాకారులు తప్పకుండా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే దగరికి వెళ్లిన ఆలయ కమిటీ సభ్యులు



మద్నూర్ లో శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయం అబివృద్దీ కొరకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావు వద్దకు హైద్రాబాద్ కి తరలి వెళ్ళిన అలయ కమిటి సబ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఎంజేపి గురుకులంలో బస చేసిన అధికారులు



బెల్లంపల్లి, మార్చి04 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాండూరు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే బీసీ బాలుర వసతి గృహంలో సోమవారం రాత్రి మంచిర్యాల జిల్లా డీఐఈఓ మండల స్పెషల్ ఆఫీసర్ అంజయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్ తో కలిసి హస్థల్లో బస చేశారు. అంతకుముందు అధికారులు హాస్టల్లోని వసతులు, రికార్డులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ. విద్యార్థులకు వదో తరగతి వరీక్షలకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు భయం ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. అనంతరం వసతి గృహంలో అధికారులు విద్యార్థులతో కలిసి నిద్రించారు.

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన తహాశీల్దార్



బెల్లంపల్లి, మార్చి4 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను తహాశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ మంగళవారం తనిఖీ చేశారు. పదవ తరగతి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థినిలకు కౌన్సిలింగ్ నిర్వహించి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం వంటగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టలని సిబ్బందిని ఆదేశించారు. తహాశీల్దార్ వెంట ఆర్ఐ ఏజజోద్దీన్, ఎస్ఓ కవిత ఉన్నారు.

# దళితుల అభివృద్ధికి 20 శాతం నిధులను కేటాయించాలి



కాజీపేట, మార్చి 04(వుదయం జిల్లా ప్రతినిధి) : దళితుల అభివృద్ధికి బడ్జెట్లో 20 శాతం నిధులను కేటాయించాలని. దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల మనోహర్. రొంటాల దేవా డిమాండ్ చేశారు. కాజీపేట మండలం రాంపూర్ అంబేద్కర్ సెంటర్ వద్ద కాజీపేట మండల సహాయ కార్యదర్శి మునిగాల స్వామి ఆధ్వర్యంలో దళిత హక్కుల పోరాట సమితి వేములవాడలో మార్చ్ 10,11,12 న జరిగే రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత హక్కుల పోరాట సమితి హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల మనోహర్, రొంటాల దేవా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా కూడా నేటికీ దళితులకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడి లాగానే ఉంది. దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని సమానత్వము, సామాజిక న్యాయము, అభివృద్ధి కుల నిర్మూలన, అన్నిటికీ ఆమెడ దూరంలో ఉన్నారన్నారు కాబట్టి దళితులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వము మేనిఫెస్టోలో పెట్టినటువంటి అంబేద్కర్ హస్తం కింద 12 లక్షల రూపాయలు, ఈ మార్చ్ లో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో దళితులకు తప్పనిసరిగా 15 శాతం నిధులను ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. బ్యాక్లాగ్ పోస్టులు భర్తీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం వనితీరు ఆమోదయోగ్యంగా లేదని వారన్నారు. పార్లమెంటులో సమర్పించిన సమాచారం ప్రకారం 9 మంత్రిత్వ శాఖ లకు సంబంధించి 82,0 22 ఖాళీలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వు చేయబడిన పోస్టులు ఉన్నాయని ఈ పోస్టులను తక్షణమే నోటిఫికేషన్ ఏసి సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్టు బిక్షపతి, కొయ్యాడ కుమార్, మునిగాల రత్నాకర్, అలువాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సమాజ పురోగతి.!

## – హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




హనుమకొండ, మార్చి 04(వుదయం జిల్లా ప్రతినిధి) : ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ, పురుష సమానత్వంతోనే సమాజం పురోగతిని సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం రోజున హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశం పై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితో పాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు మహిళలకు సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించబడ్డాయన్నారు. మహిళలకు ఉన్నత విద్యను అభ్యసించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు విద్యా, ఉద్యోగ, ఇతర రంగాలలో సమాన అవకాశాలను సాధించాలన్నారు. స్త్రీ,పురుష సమానత్వం సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందన్నారు. మహిళా సాధికారతను సాధించాలని ఆకాంక్షించారు . విద్యా,ఉద్యోగం, ఇలా ఏ రంగంలోనైనా మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడాలన్నారు. ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడి సాధించి నిరూపించుకోవాలన్నారు. స్త్రీ పురుషులు సమానం అనే భావన సమాజంలో నెలకోనాలన్నారు. ఈ సందర్భంగా ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ భిన్న రంగాలలో మహిళలు రాణిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. సమాజంలో మహిళలు అనేక విధాలుగా హింసలను, అవమానాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నేటి అభివృద్ధి చెందిన సమాజంలోనూ అలాంటి పరిస్థితులు పోయి మహిళలకు సమున్నత స్థానం కల్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమాజంలోని బాలికలను, మహిళలను గౌరవించే విధంగా పెంచాలన్నారు. ఎలాంటి అంతరాలు లేకుండా బాలబాలికలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని అన్నారు. నేడు సమాజంలో బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, విదేశాల్లోనూ విద్య, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. విభిన్న రంగాలలో మహిళల మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతిలి మాట్లాడుతూ సమాజంలోని మహిళలను గౌరవించాలని అన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణించినప్పుడే సమాజం ఎదుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతిలి మాట్లాడుతూ సమాజంలో బాలబాలికలకు సమాన గౌరవం ఉండాలన్నారు. బాల బాలికలను సమానంగా తల్లిదండ్రులు పెంచాలన్నారు. భావి జీవితం కోసం ఒక ప్రణాళికతో లక్ష్యం కోసం బాలికలు బాగా చదవాలన్నారు. బాలికలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ కె.అనితా రెడ్డి మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు సాధికారతను సాధిస్తున్నారని అన్నారు. ఎంచుకున్న ఏ రంగంలోనైనా ముందుకెళ్లాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని మహిళలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులను మహిళా అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉమెన్స్ సెల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీధర్ కుమార్ లోథ్, తిరునహరి శేషు, మహిళా అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు

# వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలి

## -బెల్లంపల్లి ఎసిపి రవికుమార్



బెల్లంపల్లి, మార్చి04 (వుదయం ప్రతినిధి) 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు 2025 ని పురస్కరించుకొని మంగళవారం మందమర్రి టోల్ గేట్ దగ్గర జాతీయ రహదారి అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని 54 వ జాతీయ భద్రత వారోత్సవాలు ప్రాముఖ్యత తెలియజేశారు. భద్రతా యొక్క అవగాహనను పెంచడానికి, ప్రమాదాలను తగ్గించడానికి 1971లో నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ( ఎన్ఎస్సి )ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి సంవత్సరం మార్చి 4న జాతీయ భద్రతా దినోత్సవాన్ని మనం జరుపుకుంటున్నాం. మేము రహదారి భద్రత గురించి ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన కూడా గత సంవత్సరం బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో గల జాతీయ రహదారి 363 మీద రోడ్డు ప్రమాదాల ద్వారా 54 మంది మరణించారని తెలిపారు,

రాత్రి సమయంలో రహదారులపై వాహనాలు నిలిపి ఉంచడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని, సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్,కాశీపేట ఎస్ఐ ప్రవీణ్ , జాతీయ రహదారి నిర్వహణ అధికారులు సునీల్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ మార్చి 04(వుదయం ప్రతినిధి)నారాయణ పేట జిల్లాలోని కొత్త మండలాలైన కొత్తపల్లి, గుండుమాల్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ స్థలాలను ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం పరిశీలించారు. ఒక్కో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ. 8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని వేయి గజాల స్థలంలో కాంప్లెక్స్ నిర్మించేందుకు అధికారులు మార్కింగ్ వేయగా జిల్లా కలెక్టర్ ఆ స్థలాన్ని, కాంప్లెక్స్ భవన నమూనా చిత్రాన్ని పరిశీలించారు. కాంప్లెక్స్ కు రోడ్డు నుంచి రహదారి సౌకర్యం ఎలా ఏర్పాటు చేస్తారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత గుండుమల్ పిహెచ్ సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే గుండుమాల్ మండల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆ స్థలంలో ఉన్న బండ రాలను తొలగించిన తర్వాత భవన నిర్మాణానికి మార్కింగ్ వేస్తామని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మిగతా స్థలంలో జూనియర్ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ గుండుమాల్ – లింగాల్ చేడ్ బీటి రోడ్డు పనులను పరిశీలించి మిగతా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పీ ఆర్ ఈ ఈ హీర్యా నాయక్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, గుండుమాల్ తహాసీల్దార్లు జయ ప్రకాష్, భాస్కర స్వామి, ఆయా మండలాల ఎంపీడీవో లు సంబ%శీ%ధిత అధికారులు పాల్గొన్నారు.

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే ర్యాలీని విజయవంతం చేయాలి.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి. ఏకు శంకర్.



పరకాల మార్చి 4 (వుదయం ప్రతినిధి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నేడు సాయంత్రం ఐదు గంటలకు హనుమకొండ కలెక్టరేట్ నుండి విద్యుత్ భవన్ వరకు హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీకి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ విచ్చేయనున్నారు. కావున మాదిగ రక్త బంధువులు డప్పు కళాకారులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలనాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నేటి హనుమకొండ జిల్లా డప్పు ర్యాలీని మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ భవిష్యత్తు కార్యచరణ మరియు ఎస్సీ ఎ బి సి డి ల వర్గీకరణ అంశం పై కీలక నిర్ణయాలను భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది. కావున ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ మరియు మండల కమిటీ నాయకులు డప్పు కళాకారులు తప్పకుండా హాజరై సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ కోరారు..

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఆదిలాబాద్, మార్చి04(వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్ పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయం ఎదుట మంగళవారం కార్మికులు కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డికి 18 సమస్యల వినతి పత్రాన్ని సమర్పించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని కోరారు.

# డంపింగ్ యార్డ్ వద్దురా నాయన

పటాన్చెరు, మార్చి04(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీలో 28వ, రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారా నగర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. డంపింగ్ యార్డ్ వద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే ర్యాలీని విజయవంతం చేయాలి.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి. ఏకు శంకర్.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

ఎన్ సిడి ప్రోగ్రాం జిల్లా అధికారి రవీందర్.




ఖానాపురం మార్చి 4 వుదయం ప్రతినిధి. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతం చేయాలని వైద్య సిబ్బందికి జిల్లా ఎన్ సీడీ ప్రోగ్రాం అధికారి పోరిక రవీందర్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎన్ సిడి జిల్లా అధికారి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసి ఆశ మీటింగ్ లో పాల్గొని పలు విషయాలను ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి తెలిపారు. అనంతరం జిల్లా ఎన్ సిడి ప్రోగ్రాం అధికారిని వైద్య బృందం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి. పల్లె డాక్టర్లు కల్పన, సునీత, రాకేశ్ సిహెచ్ఓ రాజయ్య, హెల్త్ సూపర్వైజర్లు దామోదర్ రెడ్డి,దేవిక, స్టాఫ్ నర్స్ చిన్ని, సబిత ఫార్మసిస్టు శ్రీనివాసచారి, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్ వైద్య సిబ్బంది కనకలక్ష్మి, పరోషిణి, సుజాత, రజిత, జ్యోతి, విజయ, విజయరాణి, రమ్య, భార్గవి, జ్యోతి, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ లు భాస్కర్, రాంప్రసాద్, భద్రు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి

మండలాల వారిగ ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ మార్చి04(వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు. ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య ,వైద్యం,ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి రేపు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని , గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీభవనాలు , కమ్యూనిటీ హాల్ లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసుకొచ్చారు. గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చుకోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారురాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అమలు చేస్తున్నామని గ్రామాల్లో ఇవి రాని వారు వెంటనే అధికారుల వద్ద పిర్యాదు చేయాలని సూచించారు. ఇందుకు పార్టీ నేతలు వారికి అండగా ఉండాలన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని ఇంకా ఎవరికైనా రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాకపోతే వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని ఎన్నికల కోడ్ అయిపోయిన తరవాత కొత్త రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యాయని ఎవరికైనా భూమిలేని ఉపాధి కూలీలకు డబ్బులు జమ కాకపోతే తెలిపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎవరెంతో వారికంత న్యాయం చేయడానికి కుల గణన చేశామని ఈనెల 6 న జరిగే కేబినెట్ లో 42 శాతం రిజర్వేషన్ ల చట్టబద్ధత పై కేబినెట్ ఆమోదించుకుంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలోగ్రంధాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు,సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య,చిగురుమామిడి, సైదాపూర్, బీమదేవరపల్లి,ఎల్కతుర్తి, అక్కన్నపేట, కోహెడ, మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడ మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం.

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ కి బలం...

అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్...




పరకాల మార్చి 4 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రధాత రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం నడికూడ మండల కేంద్రంలో రామకృష్ణాపురం కంటాత్మకూర్, ధర్మారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది, రామకృష్ణాపురం గ్రామా కమిటీ అధ్యక్షులు పెండ్లి లింగ రెడ్డి, కంటాత్మకూర్ గ్రామా కమిటీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య, ధర్మారం గ్రామా కమిటీ అధ్యక్షులు గడలా రమేష్ గార్ల అధ్యక్షతన ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేయడం జరిగింది..

ఈ సమావేశానికి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మరియు మండల సమన్వయ కమిటీ సభ్యులు హాజరై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది..

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని అన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన ధైర్యం,ఆత్మ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లను అమలు పరుస్తూ ప్రజా సంక్షేమం కోసం గ్రామాలా అభివృద్ధి కి నిధులు ఖర్చు చేస్తోందన్నారు, గ్రామాలల్లో ఇప్పటి వరకు మంజూరైన నిధులు,సంక్షేమ పథకాలను వివరించారు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నడికుడా మండల ప్రధాన కార్యదర్శి డా మలహాల్ రావు,మాజీ జెడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్,మాజీ జడ్పీటీసీ పాడి కల్పనా దేవి,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి,గోల్కొండ సాధనందం,పెద్ద బోయిన రవీందర్ యాదవ్,పర్నెం తిరుపతి రెడ్డి,బొల్లె బిక్షపతి,పాడి వివేక్ రెడ్డి మరియు ఇందిరమ్మ కమిటి సభ్యులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మోహన్ నాయక్ ఆధ్వర్యంలో పింగళి శ్రీపాల్ రెడ్డి విజయోత్సవ సంబరాలు.



బయ్యారం మార్చి04(వుదయం ప్రతినిధి): నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజక వర్గ ఎమ్మెల్సీ స్థానంలో పిఆర్ టియూ టీఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించినందుకు బయ్యారం మండల పిఆర్ టీయూ మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మిఠాయిలు పంచుతు సంబరాలు చేసుకున్నారు. గత నాలుగు నెలలుగా ప్రతి ఉపాధ్యాయుడు అలుపెరగని శ్రమకు అంకుటిత దీక్షతో ప్రచారం చేసి శ్రీపాల్ రెడ్డి సాధించిన జిఓ లను హామీలను ఉపాధ్యాయులకు తెవియపరచి ఆయన గెలుపులో ప్రత్యక్ష కారుకులైనారు ఉపాధ్యాయులు. శాసనమండలిలో తమ ప్రతినిధి ఉపాధ్యాయుల సమస్యలపై గలమెత్తుతారని ఇక నుంచి తమకు అన్నీ శుభాలే జరుగుతాయని, ప్రభుత్వం నుంచి వారికి రావలసిన పెండింగ్ బిల్లులు, సీపీఎస్ రద్దు మొదలగు అంశాలతో పాటు మెరుగైన పిఆర్సీ ఇప్పించడంలో శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ మోహన్ నాయక్, గుగులోత్ రామారావు, గాయత్రి,సుధాకర్,శ్రీనివాస్,రవి,సునిత, పల్లవి. శ్రీలత,వనజ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఏఎంసి చైర్మన్ ని శాలువాతో సన్మానించిన పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి.



పరకాల మార్చి 4 (వుదయం ప్రతినిధి): పరకాల వ్యవసాయ మార్కెట్ కి విచ్చేసిన నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ నీ మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 15 నెలల పాలనలో 6 గ్యారంటీలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ప్రవేశపెడుతున్న కొత్త పథకాలతో తెలంగాణ రైతు సోదరులు సోదరీమణులు ప్రజలంతా ఆనందోత్సాహాలతో ఉన్నారని తెలుపుతూ వ్యవసాయ మార్కెట్లో లో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించటం జరిగింది.

## తాడిచెట్టు పైనుంచి పడి గీత గీత కార్మికుడికి గాయాలు....



శంకరపట్నం మార్చి04(వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం తాడికల్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మొలుగూరి రఘుపతిగౌడ్ అదే గ్రామంలోని క్యాంప్ కార్యాలయ సమీపంలో గల తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కాలు జారి కిందపడిపోయాడు. దీంతో ఆయన చాతికి, పొట్టకు, తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం 108 వాహనం తరలించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



మార్చి 4 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో పలు కుటుంబాలను అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పరామర్శించారు ముందుగా

దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలో పెరాలసిస్ తో బాధపడుతున్న పెనుబల్లి నానారావు ను పరామర్శించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషిచేసి ఫిజియోథెరపీ అందిస్తానని హామీ ఇచ్చారు అనంతరం అశ్వారావుపేట మండలం సున్నంబట్టి గ్రామంలో పైదా మోహన్ రావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు అదే గ్రామంలో ట్రాక్టర్ ప్రమాదంలో వగ్గెల నరేష్ గారి 18 నెలల కుమారుడు ధనుష్ కుమార్ అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు ఏదైనా సహాయం కావాలంటే తనకు తెలియచేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## పాడి రైతుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి: రైతు సంఘం

సిపిఐ డిమాండ్



యాదాద్రి భువనగిరి/ రాజపేట, మార్చి 4 వుదయం ప్రతినిధి: పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మంగళవారం రాజపేట మదర్ డైరీ వద్ద నిరసన చేపట్టి రైతులతో కలిసి మదర్ డైరీ మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. లిఈ సందర్భంగా సిపిఐ రాజపేట మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడుతూ మాట్లాడుతూ ఇప్పటికీ నాలుగు బిల్లులు పెండింగ్లో ఉండడం వలన రైతులకు ఇబ్బందిగా మారి అప్పులు చేసి పశువులకు దానా కొనుగోలు చేస్తున్నారు వారి కుటుంబాల పోషణ కొరకు పాలనే నమ్ముకుని ఉన్నటువంటి రైతులకు ఈటువంటి ఇబ్బందులు పెట్టడం సరైనది కాదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా కూడా మదర్ డైరీ లో పాలు పోస్తున్న రైతులందరికీ బకాయిలు వెంటనే చెల్లించాలని అదేవిధంగా పాల ఉత్పత్తిదారులకు వడ్డీ లేకుండా గేదెలను కొనుగోలు చేయడానికి రుణాలు ఇవ్వాలి సబ్సిడీపై పశువులకు దాన సప్లై చేయాలి డిమాండ్ చేసారు . మండలంలో పశువుల హాస్పిటల్ దగ్గర గ్రామానికి ఒక డాక్టర్ నీ కేటాయించాలి అలాగే ఇదివరకు ఇచ్చినట్టు 50% సబ్సిడీతో పశువుల మందులు సప్లై చేయాలన్నారు. పశువులకు గేదెలకు రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని, బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఎలక్షన్లో ఇచ్చిన హామీ మేరకు ఇన్సెంటివ్ లీటర్ నాలుగు రూపాయలు చొప్పున బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాజపేట మండల అధ్యక్షుడు ఒగ్గు కర్ణాకర్ ఏఐటిసి మండల ప్రధాన కార్యదర్శి మూల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబా పరమేశ్వరి దేవికి క్షీరాభిషేకం




వెల్దండ మార్చి 4 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం. అంబా పరమేశ్వరి అమ్మవారికి క్షీరాభిషేకం 18 విశేష మంగళ ద్రవ్యాములచే అభిషేకము విశేషాలంకరణ తులసి అమ్మవారికి లలితా సహస్రనామం కుంకుమార్చన విశేష నీరాజనములు మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కావించారు ఈ సందర్భంగా మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు చైర్మన్ సందీప్ రెడ్డి, వైస్ చైర్మన్ అరుణ్ కుమార్, ఈవో ప్రసాద్, అర్చకులు కృష్ణయ్య శర్మ, వీరేశం శర్మ, శివ కుమార్ శర్మ సంతోష్ శర్మ నరహరి శర్మ, సురేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు

## నీట్ ప్రవేశ పరీక్షకు పరీక్ష కేంద్రాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి




నల్గొండ మార్చి 04(వుదయం ప్రతినిధి): మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలను పరిశీలించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి వద్ద ఉన్న విపస్య పాఠశాల ,అలాగే మీర్ బాగ్ కాలనీలో ఉన్న నల్గొండ పబ్లిక్ పాఠశాలల్లో నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాటు కై మౌలిక వసతులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కాగా నల్గొండ జిల్లాలో 5 నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనుండగా, ఈ పరీక్ష కేంద్రాలలో నీట్ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన టేబుల్లు, వెంటిలేషన్, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించగా, పట్టణంలోని ఎస్ పి ఆర్, నారాయణ, అరబిందో తదితర పాఠశాలలను సైతం పరిశీలించాలని ఆర్ డి ఓ ను ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వై.అశోక్ రెడ్డి పై మూడు పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ బిక్షపతి, నీట్ పరీక్షల లైజనింగ్ ఆఫీసర్ పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయంగా ప్రారంభమైన శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు...

యాదాద్రి భువనగిరి/ రాజాపేట, మార్చి 4 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం రేణిగుంట గ్రామ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవములు మంగళవారం ఉదయం సాంప్రదాయంగా ప్రారంభమయ్యారు. ఆలయ ట్రస్టు సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్,

నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలను ప్రారంభించగా వైదిక కార్యక్రమ నిర్వాహకులు యజ్ఞాచార్య మంగళగిరి నవీన్ ఆచార్య బృందం, అర్చక స్వాములు వేదమంత్రోచారణలతో పూజా కార్యక్రమాలను ఆరంభించారు. మంగళ వాయిద్యాలతో కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలం నివేదన తీర్థ ప్రసాద గోష్టి గోపూజ శ్రీ విశ్వక్సేన స్వామి వారి సన్నిధిలో ఉత్సవ మూర్తులకు స్నపన కార్యక్రమం అభిషేకాలు నివేదన మంగళ శాసనం తీర్థ ప్రసాద గోష్టి సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం సభా ప్రార్ధన ఉత్సవ అనుజ్ఞ శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం రుత్విక్ మరణం మృత్యుం గ్రహణ అంకురార్పణ హొమం వైన తేయ ప్రతిష్ట ఆదివాసం నివేదన మంగళ శాసనం తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు జరిగాయి. మరో ఐదు రోజులపాటు విశేష కార్యక్రమాలు వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు పూలమాలలతో పచ్చని తోరణాలతో అలంకరించారు. స్వాగత ఫ్లెక్సీలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి.

# సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

**పాఠశాలలో విద్యార్థినిలకు గుణాత్మక విద్యను అందించాలి**

**పాఠశాల చుట్టూ ఎలాంటి ముళ్లపొదలు లేకుండా పిచ్చి మొక్కలన్నింటిని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలి**

**విద్యార్థులు ఎవరు అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**







నల్గొండ మార్చి 04(వుదయం ప్రతినిధి): కొండమల్లేపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో గతంతో పోలిస్తే పరిస్థితులు ఎంతో బాగున్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కితాబునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొండమల్లేపల్లి లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ వంటగది, స్టోర్ రూమ్, కూరగాయలు, బియ్యం నిల్వ ఉంచే స్థలాలను, శుభ్రం చేసే స్థలం, తరగతి గదులను, కళాశాల పరిసరాలను, పరిశుభ్రతను పరిశీలించారు. గతంలో తాను సందర్శించినప్పుడు పాఠశాలలో పరిశుభ్రత సరిగా లేదని, ప్రస్తుతం కిచెన్ తో పాటు, పరిసరాలు అన్ని శుభ్రంగా ఉండడం, అలాగే బియ్యం నిల్వంచే చోట స్టాండ్లు ఏర్పాటు చేయడం, కొత్త స్టవ్ లు, కూరగాయలకు స్టాండ్ ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ ప్రిన్సిపాల్ ను, సిబ్బందిని అభినందించారు. వంటగదిని, డైనింగ్ ను, బియ్యం , కూరగాయలు నిల్వంచే ప్రదేశాలన్నింటిని ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ 8 వ తరగతి ఏ సెక్షన్ కి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినిలతో ఇంగ్లీష్, మాథ్స్ పై వివిధ రకాల ప్రశ్నలను అడిగి జాబులను రాబట్టారు. నాలెడ్జ్ స్పెల్లింగ్ తో పాటు, మ్యాథమెటిక్స్ లో అడిగిన అన్ని ప్రశ్నలకు విద్యార్తినిలు సరైన సమాధానాలు చెప్పడం పట్ల వారిని అభినందించి చాక్లెట్లు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థినిలకు గుణాత్మక విద్యను అందించాలని, అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని, అలాగే పాఠశాల చుట్టూ ఎలాంటి ముళ్లపొదలు లేకుండా పిచ్చి మొక్కలన్నింటిని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటిలాగే వంటగదని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు ఎవరు అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఎం. షారీలు, కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలు



రాయపర్తి మార్చి 4 (వుదయం ప్రతినిధి):మండలం ఏకే తండా గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ ఉత్సవాల లో గ్రామస్తుల ఆహ్వానం మేరకు స్థానికులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని,అమ్మవారికి శాస్త్రోప్తంగా తోరూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించే మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు"మాట్లాడుతూస్థానిక ప్రజలతో కలిసి అమ్మవారికి మొక్కలు చెల్లించుకోవడం సంతోషదాయకంగా ఉంది అని, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు,పరిష్కరించుకోవాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ కందికట్ల రాజయ్య,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,మాజీ యూత్ మండల అధ్యక్షులు ఎండి మహమ్మద్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్రా మల్లయ్య,మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి, చెవ్వు కాశీనాథం, మండల యూత్ నాయకులుచెడుపాక వెంకట్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వెంటనే అందచేయాలి



యాదాద్రి భువనగిరి /మర్చి 04 వుదయం పతినిధి :– మోత్కూర్ మండల జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వారికి అప్పజెప్పాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు.ఏనుగు జితేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏనుగు జితేందర్ రెడ్డి మాట్లాడారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జామ చెట్ల బావి ప్రధాన రహదారి వెంట ఉన్న సర్వే నెంబరు 151 లో మోత్కూరు మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులకు 28 మందికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి జిల్లా కలెక్టర్ నుండి పట్టాలు అందజేసింది అని తెలిపారు. కానీ నేటి పాలకుల నిర్లక్ష్యంతో జర్నలిస్టులకు వచ్చిన ప్లాట్లు వారు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వచ్చిన ఫ్లాట్ల విషయంలో సమస్యలు ఏమి ఉన్నా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు. ఎలాంటి వేతనాలు లేకుండా వృత్తి ధర్మం పాటించే జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి మంచిది కాదని అన్నారు

జర్నలిస్టు వృత్తిలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారని, జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి వచ్చిన ప్లాట్లను అప్పగించడంతో పాటు వారికి ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు అండెం సుధాకర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శిలు గుంటి సతీష్, రాదారపు మల్లేష్, బత్తిని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్ లో "న్యూ విజన్" విద్యార్థుల ప్రభంజనం:



నకిరేకల్ , మార్చి 4, (వుదయం ప్రతినిధి) సి ఎల్ బి (చుక్కా లక్ష్మీ బాయమ్మ) స్టేట్ లెవెల్ మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ లో "న్యూ విజన్" పాఠశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ బి అశోక్ కుమార్ తెలియజేశారు. పదవ తరగతి విభాగంలో ఆదూరి శ్రీనిధి స్టేట్ 2వ ర్యాంకు, ఏడవ తరగతి విద్యార్థి చందా చంద్రశ్రీ నందన్ 3వ ర్యాంకు, ఆరవ తరగతి విద్యార్థి కంచరకుంట్ల సంప్రీతి న 4వ ర్యాంకు, 8వ తరగతి విద్యార్థి బానోత్ మోహన్ 5వవ ర్యాంకు, నాలుగవ తరగతి విద్యార్థి టీ నక్షత్ర 6వ ర్యాంకు, 9వ తరగతి విద్యార్థి ఏరుకొండ కృత్విక 7వ ర్యాంకులు సాధించారని పరీక్షల ఇంచార్జ్ కె రంజిత్ రెడ్డి తెలియచేశారు. ఈ ర్యాంకర్లను ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలోని ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ లో సీఎల్బి అవార్డు కౌన్సిల్ వారిచే నగదు బహుమతి, షీల్డ్ , సర్టిఫికెట్లతో విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. మంగళవారం రోజు పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ బి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో జరిగే ఐఐటి తరగతులు, కాంపిటేటివ్ పరీక్షలపై నిత్యం జరిగే తరగతుల వల్లే ఇది సాధ్యమైందని, ఇది మాకు చాలా గర్వకారనంగా ఉందని తెలియజేశారు.

# హలో పద్మశాలి చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**రాష్ట్రం మొత్తం సిరిసిల్ల ప్యాకేజీ ప్రకటించాలన్న బోగ హరినాథ్**



పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

రాజపేట, మార్చి04(వుదయం ప్రతినిధి): ఈనెల 9న, హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభ జరుగుతున్న సందర్భంగా, మంగళవారం రాజాపేట మండల పద్మశాలి సమావేశంలో జిల్లా పద్మశాలి అధ్యక్షులు హాజరు అయి సభను విజయవంతం చేయాలని చిక్క వెంకటేశం కోరుతూ ఆయన ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రచయిత భోగ హరినాథ్ మాట్లాడుతూ, తరతరాల నుంచి కులవృత్తియకు చేనేత వృత్తినే నమ్ముకుంటూ జీవిస్తూ, నూటికి 99 శాతం ఏ పంట భూములు లేకుండా ఉన్నటువంటి పద్మశాలీలకు జియో టాక్ ఉన్న చేనేత మొగ్గలవారికి సబ్సిడీ మరియు 50 సంవత్సరాలు ఉన్నవారికి పెన్షన్ అని గవర్నమెంట్ ప్రకటించడం కాకుండా, 50 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత కలిగిన ప్రతి పద్మశాలీయునికి, రాష్ట్ర ప్రభుత్వం చేనేత గుర్తింపు కార్డు ఇచ్చి 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, మరియు పవర్ లూమ్స్ కు 10 అస్వర్ లోపు కరెంటు కు సిరిసిల్లలో పూర్తి సబ్సిడీ ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం పవర్ లూమ్స్ కు సిరిసిల్ల ప్యాకేజీని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వైకుంఠం, జిల్లా సెక్రటరీ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ గాడేపల్లి శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీశైలం పెంట గోపాల్ ఆడెపు లక్ష్మీనారాయణ ఎక్కడ దేవి లక్ష్మయ్య సుంచు నారాయణ పొట్టబత్తిని వెంకటేష్ ఆడెపు గణేష్ బిర్రు బాలకృష్ణ గర్దాస్ శ్రీశైలం సకినాల శ్రీను గొట్టిపాముల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల ఎంపికను పూర్తి చేయాలి.!

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ, మార్చి 04(వుదయం జిల్లా ప్రతినిధి) : మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకానికి జిల్లాలో ఎంతమంది ఎంపికయ్యారని, ఎన్ని దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చాయనే, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంపికకు సంబంధించిన విధివిధానాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఈ పథకానికి తల్లితండ్రులు లేని బాలబాలికలకు మొదటి ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి,బాల రక్షా భవన్ జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, సోషల్ వర్కర్లు ఎం శ్రీనివాసులు,జి సునీత,ఎస్ చైతన్య,ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరి పంటను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి



కాసిపేట మార్చి 4 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని ధర్మరావుపేట గ్రామంలో రైతులతో కలిసి వరి పంటను సందర్శించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ తెలిపారు వరి పంట ప్రస్తుతం పిలక దశలో ఉంది అని ప్రస్తుతం అక్కడక్కడ కాండం తొలిచే పురుగు ఆశించినది అని దీని నివారణకు క్లోరాన్త్రిలిప్రోల్ 0.4% గుళికలు 4 కిలోలు ఒక ఎకరాకు చల్లాలి లేదా క్లోరాన్త్రిలిప్రోల్ 60 మి. లీ. లేదా ఐసోసైక్లోసెరమ్ 18% %బాజ% 120 మి. లీ. నీ 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి అని రైతులకు సూచించారు అలాగే చౌడు వలన మొక్క ఎదుగుదల లోపించి ఆకులు ఎండినట్లు కనిపించడం తో పొలాన్ని వెంట్రుక మందం పగుళ్లు వచ్చేంత వరకూ ఆరబెట్టి మళ్ళీ నీళ్లు ఇవ్వాలి అని సూచించారు . అలాగే జింక్ లోప నివారణకు వరి నాటిన 45 రోజుల లోపు చెలామిన్ జింక్ 400 గ్రా 200 లీ నీటిలో కలిపి పిచికారి చేయాలి అని రైతులకు తెలిపారు.

# అక్రమ రేషన్ బియ్యం దందా అరికట్టాలి తాసిల్దార్ కి వినతి



జయశంకర్ భూపాలపల్లి మార్చి04(వుదయం ప్రతినిధి) అక్రమ రేషన్ బియ్యం దందా అరికట్టాలి చిట్యాల తాసిల్దార్ కి వినతి అందజేసినట్లు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు చిట్యాల మండలంలోని కొంతమంది రేషన్ డీలర్లు రేషన్ లబ్ధిదారుల నుండి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొంటూ సొమ్ము చేసుకుంటున్నారని అదేవిధంగా జూకల్ మండలంలోని రైస్ మిల్లర్లపై తనిఖీలు నిర్వహించాలని మండల రెవెన్యూ వ్యవస్థను అన్నారు కొంతమంది రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుండి కేజీకి 7నుండి 10 రూపాయలకు రేషన్ బియ్యాన్ని కొంటూ వాటిని దళారీలకు ఎక్కువ రేటుకి అమ్ముకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మండలంలోని రైస్ మిల్లర్లు పిడిఎస్ దొడ్డు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సన్నబియంగా మార్చి గ్రామాలలోని కిరాణాలలో ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని వినతి పత్రం లో కోరినట్లు పేర్కొన్నారు మండల రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని దొడ్డు బియ్యం అక్రమ రవాణా రైస్ మిల్లర్ల రీసైక్లింగ్ వ్యవస్థలపై ప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులు ఉక్కు పాదం మోపాలని కోరుతున్నాం అన్నారు లేనిపక్షంలో మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# నేషనల్ సైన్స్ డే ఉత్సవాలలో సేక్రెడ్ హార్ట్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



యాదాద్రి భువనగిరి /మర్చి 04 వుదయం పతినిధి :–మోత్కూర్ మండల స్థాయి సైన్స్ డే ఉత్సవాలలో సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు వివిధ కేటగిరిలలో అత్యధిక బహుమతులు గెలుచుకోవడం జరిగింది. అందులో భాగంగా వ్యాస రచన విభాగంలో జి. రుచిత ప్రథమ, పద్యపఠన విభాగంలో కే పౌర్ణమి ప్రథమ, పి మైత్రి తృతీయ, పాటల పోటీ విభాగంలో ఎస్ శ్రీనిధి, ఎల్ బన్ను ప్రథమ, వేషధారణ విభాగంలో పేయ్ ప్రేమ్చంద్ ప్రథమ, జి నికిత తృతీయ మరియు డ్రాయింగ్ విభాగంలో కె ప్రేమ్ కుమార్ ద్వితీయ,ఎస్ అభిగేల్ తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. అదేవిధంగా సైన్స్ డే రోల్ ప్లే విభాగంలో కూడా ప్రథమ బహుమతిని గెలుచుకోవడం జరిగింది.

వివిధ విభాగాలలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎం తానయ్య, పాఠశాల సైన్స్ టీచర్స్ యన్ కృష్ణ, ఎం లుర్దు మేరీ, వి లక్ష్మీ భవాని మరియు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది.

# ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




నల్గొండ మార్చి 04(వుదయం ప్రతినిధి): ఈ నెల 05 వ తేది నుండి 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు.

పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# పరిశీలన పేరుతో, అర్హులైన చేనేత కార్మికులకు అన్యాయం చెయ్యొద్దు

## చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

యాదాద్రి భువనగిరి / మార్చ్ 04 వుదయం పతినిధి :- మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో గుండు వెంకటనర్సు మాట్లాడుతూ. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి, చేనేతకు చేయుత, చేనేత భరోసా, చేనేత బీమా, పథకాలను ప్రవేశపెట్టిందని, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి మొగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికునికి జియోట్యాగ్ నెంబర్ వేసి అమలు చేశారని, అవి చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోపడ్డాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికుల పోరాట ఫలితంగా ఆ



పథకాలను పునర్ ప్రారభింస్తామని ప్రకటన చేసినప్పటికి, నేటికీ ప్రారంభించకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ, కార్మికులను అయోమయానికి గురించేస్తుందని విమర్శించ్చారు. ఇప్పటికే చేనేత శాఖ జిల్లా అధికారులు ఇంటింటికి తిరిగి జిల్లాలోని ప్రతి మగ్గాన్ని సర్వే చేశారని, కాని ప్రభుత్వం రీ సర్వే పేరుతో కాలయావన చేసన్తూ, అమలు చేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు. చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు

# సాగర్ జలాలతో చెరువులు నింపి పంటలను కాపాడాలి

## పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.



మధిర మార్చి 4 (వుదయం ప్రతినిధి) సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ సమావేశం దివ్వల వీరయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ హాజరై మాట్లాడుతూ పంట పొలాలు నీళ్లందక ఎండిపోతున్నాయని చివరి భూముల వరకు సాగర్ జలాలు అందించాలని సాగర్ జలాలతో చెరువులన్నీ నింపాలని. రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ధాన్యం మొక్కజొన్న మిర్చి పండ్ల తోటల రైతులు సాగర్ జలాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. మిర్చికి గిట్టుబాటు ధరను క్వింటాలకు 25000రూ చొప్పున అందించాలని మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని, మిర్చిని ఆహార పంటల జాబితాలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనువిజ్ఞప్తి చేయడం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని రైతులందరికీ రుణమాఫీ చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలని, కొత్త పెన్షన్లు విడుదల చేయాలని పెన్షన్లను 4000 రూపాయలకు పెంచాలని వికలాంగులకు 6000 రూపాయలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పైన ప్రభుత్వం ఇచ్చిన హామీల పైన పెద్ద ఎత్తున ఆందోళనలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, శీలం నరసింహారావు, దొండపాటి నాగేశ్వరరావు, మందా సైదులు, బట్టు పురుషోత్తం, కిలారు సురేషు, రచబంటి రాము, పడికంటి మురళి, మద్దాలా ప్రభాకర్ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ సిస్టమును పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీతో కలిసి ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి మార్చి04(వుదయం ప్రతినిధి): శేరిలింగంపల్లిలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల టీఎన్జీవో కాలనీ అలైబలై చౌరస్తా నుండి జి పి ఆర్ ఏ క్వార్టర్స్ ప్రధాన రహదారిపై 44. 59 లక్షలు నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం చుడుతున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సెంట్రల్ లైటింగ్ ద్వారా రాత్రి సమయం లో రహదారిపై ప్రయాణించే ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ చుట్టుపక్కల ఐటీ సెక్టార్ కారణంగా ఉద్యోగస్తులు తమ విధులను పూర్తి చేసుకొని సంకరిస్తూ ఉంటారని వారికి రహదారిపై ఎటువంటి సమస్యలు తలెత్తకుండా 44. 59 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ సిస్టం నీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పనులు నిమిత్తం పూర్తిచేసిన అధికారులకు ఆయనకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈ ఈ మల్లికార్జున్, డి ఈ కవిత, సూపర్వైజర్ మహేష్ రెడ్డి ,రాజు ,పవన్ ,డివిజన్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

నారాయణఖేడ్, మార్చి04(వుదయం ప్రతినిధి): బాలికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్ అన్నారు. సదాశివపేట మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎస్సై కృష్ణయ్య, ప్రిన్సిపాల్ లావణ్య పాల్గొన్నారు.

# పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్



సత్తుపల్లి మార్చ్ 4 (వుదయం ప్రతినిధి)పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరావు మాదిగ అశ్వరావుపేట మండలం నారవారిగూడెం కు చెందిన దళిత కులానికి చెందిన కలపాల నాగరాజు అనే వ్యక్తిని ఒక కోడిపుంజు కేసులో పోలీసులు అనుమానాస్పదంగా వ్యవహరించి ఒక చిన్న బాలుడు దాదాపు 5 సంవత్సరాలు ఉన్న బాలుడు చెప్పిన మాటలు విని చిత్రహింసలకు గురి చేశారని. అతనిపై ఎస్సై రామ్మూర్తి, మరియు వారికీ సహకరించిన పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించి అతని కోలుకో లేకుండా చేశారన్నారు. ప్రస్తుతంఅతను సత్తుపల్లీ గవర్నమెంట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఏపూరి వెంకటేశ్వరరావు అక్కడకు చేరుకొని కలపాల నాగరాజును పరామర్శించి పోలీసులు చేసిన చిత్రహింసలను అతని భార్య ద్వారా అడిగి తెలుసుకున్నారు. మూడు రోజుల క్రితం జరిగిన వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో జరిగిన లారీ డ్రైవర్ ఘటన,అశ్వారావుపేట లో జరిగిన ఎస్ఐ సూసైడ్ కేసు విషయాలు, గుర్తు చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వంలో హోం శాఖ మంత్రి లేకపోవడం, దురదృష్టకరమని అశ్వారావుపేట పోలీసులు నాగరాజు కుటుంబానికి చేదోడు వాదోడుగా లేని పక్షంలో మరో నాలుగు రోజుల్లో ఎమ్మార్పీఎస్ తరఫున భవిష్యత్ కార్య చరణను ప్రకటిస్తామని వారికి ఎమ్మార్పీఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని పోలీసుల వైఖరి తీవ్రంగా ఖండిస్తూ హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న నాగరాజును చూసి హాస్పిటల్లో ఉన్న స్థితిగతులను పరిశీలించి కనీస వసతులు కూడా లేవని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల ఇన్చార్జి గొల్లమందల ముత్తారావు మాదిగ,సత్తుపల్లి మండల అధ్యక్షుడు నల్లంటి అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులు దువ్వూరు రమేష్ మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు గోళ్ళమూడి శ్రీనివాసరావు మాదిగ, తడికమల్ల దేవదాసు మాదిగ, పరిగడుపు లక్ష్మణ్ మాదిగ, సింగపోగు రాంబాబు మాదిగ, గోళ్ళమూడి మారేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# టి బీ అవగాహన క్లబ్ ఏర్పాటు



మధిర,మార్చి04 (వుదయం ప్రతినిధి)కేంద్రం ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ద్వారా ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి భాయ్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ద్వారా టీబీ అవగాహన ప్రోగ్రాంలో ఉత్తమ వైద్యుడు గా అవార్డు పొందిన జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు,స్టేట్ టీబీ నివారణ సంస్థ జెడి డాక్టర్ రాజేశమ్ ప్రోత్సహ%శీ%తో టీబీ మహమ్మారి పై ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలి అనే ఉద్దేశంతో ప్రముఖ జానపద కళాకారుడు ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య ఆధ్వర్యంలో పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు కో ఆపరేషన్ తో సెలవుదినాలు రాత్రి పూట గ్రామాల్లో పట్టణాలలో క్షయవ్యాది గురించి ప్రజలకు సంపూర్ణముగా అవగాహన పరచి దీని పై యూత్ ను చైతన్య పర్చాలి అనే ఉద్దేశం తో లంకా కొండయ్య సోమవారం రాత్రి మధిర టౌన్ లో స్టాండింగ్ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ రెవరెండ్ జాన్ ఫిటర్ పాల్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మధిర మండలంలో పని చేసే వివిధ క్రైస్తవ ఫెలోషిఫ్ యూనియన్ నాయుకులు మండలంలో పని చేసే పాస్టర్ లు గెట్ టూ గెథెర్ ప్రోగ్రాంలో కొండయ్య ఏర్పాటు చేసిన టీబీ అవగాహన క్లబ్ ను క్రైస్తవ పెద్ద లు ఏర్పాటు చేసి ప్రతి ఆదివారం తమ-తమ చర్చ్ లు నందు క్షయ (ట్యూబర్ క్యూలో సిస్ జబ్బు ) వ్యాది గురించి అవగాహన పరచి క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని సంపూర్ణ ముగా వివరించారు. అనంతరం పెద్దల చేతుల మీదుగా టీబీ అవగాహన క్లబ్ బులెటెన్ ఆవిష్కరణ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ ఫెలో షిఫ్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి లు పాస్టర్ ఎన్ బాబురావు (తెలంగాణ ట్రైబల్ఇవంజీ కాల్ మినిస్ట్రీ), పాస్టర్ గొల్లమందల దయాకర్ చర్చ్ అఫ్ గాడ్ హెల్పింగ్ హ్యాండ్ ట్రస్ట్ నిర్వహకులు, తెలంగాణ మధిర మండలం పాస్టర్ స్ అసోసియన్ అధ్యక్షు, కార్యదర్శి లు డీ జాన్ ఫిటర్, నంద్రు జాషువా, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిలింగ్ యూనియన్ మండలం అధ్యక్షు, కార్యదర్సులు పాస్టర్ తడికమళ్ళ ఆనంద రావు, దోర్నాల యేసు పాదం, జాన్ వేస్లీ పాల్గొన్నారు. వీరి తో పాటు పాస్టర్ టి జీవ రత్నం, యేసు రత్నం పీడీ దానెలు పాస్టర్ కృష్ణా మూర్తి, ఎమ్ ఆనందరావు నతనీయేలు తది తరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న లోక్ అదాలత్

## : సీనియర్ సివిల్ జడ్జి



మెదక్, ( 2025 మార్చ్ 04 వుదయం ప్రతినిధి : మంగళవారం మెదక్ కోర్టు ఆవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈనెల 8న జరుగు లోక్ అదాలత్ పై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గమే రాచమార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత మరియు సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశవ్యాప్తంగా ఈనెల 08 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ గౌరవ చైర్ పర్సన్ గారి ఆదేశాలమేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేది నుంచే లోక్ అదాలత్ బెంచీలను ఆయా న్యాయస్థానాలలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.. వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు, చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహృద్భావ మార్గం. అని అన్నారు అంతేకాకుండా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్ తో వేగంగా కేసులు పరిష్కారం అవటమే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు. కక్షిదారులు న్యాయస్థానానికి కట్టిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చు అని వివరించారు.

. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కక్షిదారులకు న్యాయసమ్మతమైన కక్షిదారుల సమ్మతమైన నిబంధనలతో అవార్డు ఇస్తారన్నారు. దీని మీద అప్పీలుకి వీలులేకపోవటం వల్ల ఇదే చివరి తీర్పు అవుతుందని చెప్పారు. కావున మెదక్ జిల్లా కక్షిదారులు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని, మరియు ప్రజలందరూ ఒక సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జీవించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోరుతుంది. అని వివరించారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద గుంపులుగా ఉండటం నిషేధం

## - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ, మార్చి 04(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రేపటి నుండి ఈ నెల 25వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సదా సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టం అమలు అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు అనుసరించి రేపటి గుంపులు ఉండడం,ర్యాలీలు, సభలు, ధర్నాలు,సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయుడం నిషేధించబడ్డాయి.

అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని. ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# గర్భిణీ ఆరోగ్య రక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## పీహెచ్ సి లో ఆశ డే కార్యక్రమం





మధిర,మార్చి04(వుదయం ప్రతినిధి)మధిర మండలం పీహెచ్ సి దెందుకు రు లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున పీహెచ్ సి వైద్యలు డాక్టర్ బీ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్య%శీ% పై పారా మెడికల్ సిబ్బంది దృష్టి సారించి హై రిస్క్ గర్భవతు లను గుర్తించి డాక్టర్ ద్వారా వైద్య సేవలు అందించే టట్లు చూడలని వివరించారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్ వి వెంకటేశ్వర్లు అంటూ వ్యాధులు గురించి, వడ దెబ్బ గురించి అవగాహన, ఆశ నోడల్ పర్సన్ బీ సరోజినీ దేవి కుటుంబం నియంత్రణ పద్ధతులు గురించి వివరించినారు. ఈ కార్యక్రమం లో ఆశ ఫెసిలీటే ట ర్ వి విజయ కుమారి, లంకా కొండయ్య వివిధ పారా మెడికల్ సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

# గర్భిణీ ఆరోగ్య రక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## పీహెచ్ సి లో ఆశ డే కార్యక్రమం





మధిర,మార్చి04(వుదయం ప్రతినిధి)మధిర మండలం పీహెచ్ సి దెందుకు రు లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున పీహెచ్ సి వైద్యలు డాక్టర్ బీ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్య%శీ% పై పారా మెడికల్ సిబ్బంది దృష్టి సారించి హై రిస్క్ గర్భవతు లను గుర్తించి డాక్టర్ ద్వారా వైద్య సేవలు అందించే టట్లు చూడలని వివరించారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్ వి వెంకటేశ్వర్లు అంటూ వ్యాధులు గురించి, వడ దెబ్బ గురించి అవగాహన, ఆశ నోడల్ పర్సన్ బీ సరోజినీ దేవి కుటుంబం నియంత్రణ పద్ధతులు గురించి వివరించినారు. ఈ కార్యక్రమం లో ఆశ ఫెసిలీటే ట ర్ వి విజయ కుమారి, లంకా కొండయ్య వివిధ పారా మెడికల్ సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి



నిర్మల్ జిల్లా మార్చి04(వుదయం ప్రతినిధి): నిర్మల్ : పట్టణంలోని దీక్ష జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సి ఎస్ సుధారాణి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సంజీవ్, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకట్ రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరం 423 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 328 విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు 30 నిమిషాల ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 4 వుదయం ప్రతినిధి:

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 5 వ తేది నుండి 25 వ తేదీ వరకు జరగనుండగా స్థానిక రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల కేంద్రానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపర్డెంట్ వేణు ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 86 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరం 126 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. విద్యార్థులందరు కూడా పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చీఫ్ సూపర్డెంట్ వేణు ప్రసాద్ కోరారు.

# మోడల్ స్కూల్లో సైన్స్ ఫెయిర్





మెదక్, ( 2025 మార్చ్ 04 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో మంగళవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రామాయపేట మండల విద్యాధికారి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు చేసిన నృత్యం పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు చాలా ఉపయోగకరమని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కొత్తగా ఆలోచించేలా ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం



మెదక్, ( 2025 మార్చ్ 04 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా కీర్తన, ఎంఈఓ గా పూజ వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్ మార్చి 04(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లె లో వెలసిన శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) బ్రహ్మోత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. వచ్చే నెల (ఏప్రిల్) 11 నుంచి 14 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కల్పించాలని, అలాగే మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయని, కొత్తగా ఎన్ని మరుగుదొడ్లను నిర్మిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతర ప్రాంగణంలో పాత మరుగుదొడ్లు 40 ఉన్నాయని, కొత్తగా గతేడాది మరో 40 మరుగుదొడ్లను నిర్మించినట్లు మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు తెలిపారు. అయితే పాత, కొత్త మరుగుదొడ్లు అన్నింటికి నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 11న ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని జాతర విధులలో పాల్గొనే అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతరలో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఐడెంటి కార్డులు ఇవ్వాలని డి పి ఓ కృష్ణను ఆదేశించారు.మరుగు దొడ్ల నిర్మాణంతోపాటు 10 డ్రెస్ చెంజి%శీ%గ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు.జాతరలో పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు ఎంతమంది కార్మికులు ఉన్నారని అధికారులను అడగగా, మొత్తం 210 మంది పారిశుద్ధ కార్మికులు ఆలయంలో, జాతర ప్రాంగణంలో పారిశుద్ధ్య సేవలు అందిస్తారని డిపిఓ కలెక్టర్ కు తెలిపారు. ఆలయం అవరణ నుంచి జరిగే రథోత్సవంలో ఎలాంటి అపశృతి జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. రథం వెళ్లేదారిలో విద్యుత్



తీగలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆలయంతో పాటు జాతర ప్రాంగణమంతా విద్యుత్ అలంకరణలను చేయాలన్నారు. విద్యుత్ శాఖ పరంగా 20 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంతో పాటు జాతర ప్రాంగణంలో నిత్యం బ్లీచింగ్ పౌడర్ చల్లి, దుర్గంధం లేనట్లు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇక భారీ కేడ్స్ విషయంలో పోలీసుల సమన్వయం చేసుకోవాలన్నారు.జాతర ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో సమన్వయం చేసుకొని పర్యవేక్షించాలని ఆదేశించారు. జాతరలో భక్తులకు పంపిణీ చేసేందుకు అవసరమైనన్ని ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని,మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారికి సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతరలో రెండు మొబైల్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాలని డీ ఆర్ డి ఓ మొగులప్ప కు సూచించారు. దేవాదాయ శాఖ నుంచి 30 మంది సిబ్బందిని డిప్యూ ట్ చేసుకోవాలని ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కు సూచించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణకు కలెక్టరేట్ నుంచి స్పెషల్ అధికారిని నియమిస్తామని, అలాగే దేవదాయ శాఖ నుంచి ఆర్ జే సీ, ఏ సి లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ కోరారు. పారిశుద్ధ్యం, తాగునీరు, టాయిలెట్, విద్యుత్, బందోబస్తు, ట్రాఫిక్ ఇలా ప్రతిదీ పాయింట్ టూ పాయింట్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ నుంచి ఫండ్స్ వచ్చేలా చూడాలని సంబంధిత అధికారికి ఆమె సూచించారు. జాతరలో రేట్ చార్ట్ ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు 8 నుంచి 10 లక్షల మంది భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖ అధికారుల సమన్వయంతో అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. జాతరలో శాంతిభద్రతలు పరంగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. శాఖల వారీగా ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అయితే సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవాలలో పోలీసు బందోబస్తు సరిగ్గా ఉండదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నారాయణపేట కోస్గి డిపోలతోపాటు మహబూబ్ నగర్, తాండూర్ డిపోల నుంచి కూడా ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో జరిగే బావోజి బ్రహ్మోత్సవాలు దేశంలోనే ఇంత ఘనంగా ఎక్కడా జరగవని, ఈ ఉత్సవాలను రాష్ట్ర ఉత్సవాలుగా గుర్తించేలా ప్రభుత్వానికి నివేదించాలని దేవాలయ కమిటీ సభ్యుడు కలెక్టర్ ను కోరారు. 2008లో 1.47 లక్షల ఆలయ నిధులు నారాయణపేట ఆర్డిఓ కార్యాలయంలో భూసేకరణ కోసం చెల్లించడం జరిగిందని, కానీ ఇంతవరకు రథోత్సవం జరిగే ప్రాంతంలో భూసేకరణ జరగలేదని ఇప్పుడైనా భూసేకరణ పై దృష్టి సారించాలని ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ ను కోరారు. దేవాదాయ శాఖ నుంచి ఆలయానికి రెగ్యులర్ ఈవోతో పాటు క్యాడర్ స్ట్రెంత్ కావాలని కోరారు. కాగా సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్, కడ ప్రత్యేక అధికారి శ్రీ గురులోక్ మాసంద్ ప్రభు ను, కాళికా దేవిని ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచంద్రనాయక్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, జిల్లా వైద్యానికి శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, మిషన్ భగీరథ డి ఈ రంగారావు, పి ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ, ఎక్సైజ్, దేవాదాయ శాఖ, పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక, ఇరిగేషన్, ఆర్టీసి, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులతో పాటు కొత్త పల్లి తహసిల్దార్, మద్దూరు ఎస్. ఐ, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి మార్చి 04(వుదయం ప్రతినిధి) శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, కొడవటంచలో ఈ నెల 9 నుండి 26వ తేది వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పై రెవెన్యూ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూఎస్, సింగరేణి, ఆర్ అండ్ బి, సమాచార, దేవాదాయ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయములో ప్రత్యేక విధులు నిర్వహణకు గ్రామ సిబ్బందిని డిప్యూట్ చేసి, పారిశుద్యం, పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. దేవాలయాన్ని విద్యుద్దీ కరణ చేయడంతో పాటు పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు.

దేవాలయ ఆవరణలో సెంట్రల్ లైటింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

బ్రహ్మోత్సవాల రోజుల్లో దుమ్ము లేవకుండా భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు ద్వారా నీళ్లు చల్లే పనులు చేపట్టాకని తెలిపారు. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల సౌకర్యార్థం గ్రామంలోని అన్ని రహదారుల్లో వీధి లైట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే చెరువు వైపు, పార్కింగ్ స్థలాలు, భక్తుల వుండే జాతర స్థలాలలో తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేయాలన్నారు.

జాతరకు వచ్చే కొడవటంచ బైపాస్, రేపాక కొడవటంచ రోడ్ మరియు గూడప్పల్లి-కొడవటంచ దారులలో అడ్డంగా ఉన్న పొదలు ముళ్ళ పొదలు తొలగించి, మొరం పోసి గుంతలు పూడ్చు పనులు పూర్తి చేయాలని సూచించారు. తాత్కాలిక బస్టాండ్ మరియు భక్తుల వాహన పార్కింగ్ స్థలాలను గుర్తించి భక్తులకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయ ఆవరణలో 0
6 బోర్లు ఉన్నాయని, ఇందులో 4 మాత్రమే పని చేస్తున్నాయని, మిగతా 2 బోర్లు మరమ్మతులు నిర్వహించి అందుబాటులో కి తేవాలని తెలిపారు.జాతర రోజులలో మిషన్ భగీరథ మంచినీరు



సరఫరా చేయాలని, నీళ్ల ట్యాంకుల దగ్గర భక్తుల వాడిన నీరు భూమిలో ఇంకు పోయేందుకు ఇంకుడుగుంతలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.మహిళలు సౌకర్యార్థం స్నాన ఘట్టాలు వద్ద బట్టలు మార్చుకొనే గదులు మరియు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.జాతర సమయములో ప్రత్యేక విధులు నిర్వహించుటకు రెవెన్యూ సిబ్బందిని డిప్యూట్ చేయాలని సూచించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని అనుసరించి తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.శ్రీ స్వామివారి దర్శనం నిమిత్తం క్యూలైన్ వద్ద వీఐపీలు వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం దర్శనం కల్పించుట, కళ్యాణం జరుగు రోజు తేది: 10-03-2025, బండ్లు తిరుగు రోజు 14-03-2025 (బోనములు, పెద్ద రథం, ఎడ్ల బండ్లు, ప్రభ బండ్లు, ఇతర వాహనాలు తిరుగు) సమయంలో మరియు గజవాహనముల సమయంలో ప్రశాంతంగా జరుగుటకు తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.జాతర సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పర్యవేక్షించుటకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవముల సందర్భంగా ఎటువంటి ఆటంకం కలగకుండా 24 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో ఉండు ప్రదేశాలలో లైటింగ్ కొరకు అవసరం ఉన్నచోట క్రొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల రోజులలో భక్తుల సౌకర్యార్థం అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు, వైద్య సిబ్బంది 24 గంటలు భక్తులకు అందుబాటులో ఉండే విధముగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వాటర్ ట్యాంకులు, త్రాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 108 అంబులెన్సలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూపాలపల్లి డిపోతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తుల సౌకర్యార్థం నిరంతరం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎం కు సూచించారు.గర్మిల్లపల్లి, టేకుమట్ల, చిట్యాల, చల్లగరిగ మీదగా కొడవటంచ దేవాలయమునకు వచ్చు విధంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అన్నారు. భూపాలపల్లి నుండి పరకాల వెళ్లే బస్సులు భాగిర్తిపేట మీదగా కొడవటంచ ఆలయం వరకు, రేగొండ నుండి పరకాలకు వెళ్ళే విధంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని తెలిపారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా సింగరేణి కాలరీస్ నుండి స్కౌట్స్ సిబ్బంది క్యూలైన్ మెయింటెనెన్స్, భక్తులకు త్రాగునీరు సరఫరా చేయు సేవలు అందించాలని అన్నారు. కొడవటంచ గ్రామానికి వచ్చు దారిలో కొడవటంచ బైపాస్, రేపాక, చల్లగరిగ మరియు గూడప్పల్లి రహదారిలో పిచ్చి చెట్లు, ముళ్ళ కంపలు తొలగించి గుంతలు పూడ్చాలని తెలిపారు. బాగార్తిపేట నుండి కొడవటంచ దేవాలయమునకు వచ్చు రోడ్డుకు మరమ్మతులు చేయాలని సూచించారు.ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. జాతర ప్రాంగణములో భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్డీవో రవి, డిఎస్పీ సంపత్ రావు, ఈఓ మహేష్, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.


# రుణమాఫీ బట్ల బోనస్ ఎగవేతకు కుట్ర పన్నుతున్న రాష్ట్ర ప్రభుత్వం.

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.



నర్సంపేట వుదయం ప్రతినిధి మార్చి 4.నర్సంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం నెరవేర్చలేని హామీలు ఇచ్చి రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చ లేదన్నారు. రుణమాఫీ, వడ్ల బోనస్ మరియు రైతు బీమా పథకం ఎగవేతకు కాంగ్రెస్ పన్నుతున్నారని, గత రెండు నెలలుగా రైతులకు చెల్లించవలసిన 438 కోట్ల వడ్ల బోనస్ ఎగవేతకు కుట్ర చేస్తున్నరణి, రైతులు బోనస్ పైసలు అడుగుతున్నారని వడ్ల కొనుగోలు కేంద్రాలను బ్లాక్ మెయిల్ చేస్తూ , కౌలు రైతుల విచారణ పేరు మీద కాలయాపన చేస్తున్నారని నర్సంపేట నియోజకవర్గనికి మంజూరైన రెండో విడత పంట నష్టపరిహారం 2630 మందిరైతులకు ఇప్పటివరకు డబ్బుల చెల్లింపు జరగలేదని, రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ ఇంకా అసంపూర్తిగానే మిగిలి ఉందన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే చోద్యం చూస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి ఢిల్లీ యాత్ర చేస్తున్నారన్నారు. రైతు బీమా కోసం ఎల్ఐసీ ప్రీమియం చెల్లించలేదని, రూ.750 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్ల ఇప్పటికే 476 మంది రైతులు మరణించారని, మరణించిన రైతులకు రైతు బీమా కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో దాదాపు 3 వేల రైతు కుటుంబాలకు రైతు బీమా పరిహారం అందలేదన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడొద్దు అని కేసీఆర్ ప్రభుత్వం రూ.5 లక్షల రైతు బీమా పరిహార పథకాన్ని ప్రవేశపెట్టి, 40 లక్షల రైతులకు ప్రతీ సంవత్సరం ఆగస్టు నెలలో రూ.1,450 కోట్ల ప్రీమియం చెల్లించేదని, రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సుమారు రూ.750 కోట్ల బకాయిలు పెండింగ్ పెట్టాడని సకాలంలో ప్రీమియం చెల్లించనందు వలన రైతు బీమా మంజూరు ఆలస్యం అవుతుంది, దాదాపు 3 వేలకు పైగా కుటుంబాలకు రైతు బీమా పరిహారం దక్కలేదని, ఒక వైపు కాంగ్రెస్ తెచ్చిన కరువుతో జనాలు గోస పడుతుంటే కనీసం వారు చనిపోయాక రైతు బీమా కూడా ఇవ్వట్లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పెద్ది తెలిపారు.

# వివేకానంద విగ్రహానికి ప్రతిష్టాపన చేసిన పరూపాటీ శ్రీనివాస్ రెడ్డి




రాయపర్తి మార్చి 3 (వుదయం ప్రతినిధి):మండలం కాట్రపల్లి గ్రామంలో స్థానిక వివేకానంద యూత్ అసోసియేషన్ వినతి మేరకు వారు నూతనంగా ఏర్పాటు చేస్తున్న వివేకానంద విగ్రహని కావాలని కోరగా వెంటనే స్పందించి వారి వినతి మేరకు విగ్రహాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి, ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూన మధు, రాష్ట్రఎస్టీయూనియన్ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజావెల్లి ప్రసాద్, చందు రామ్ యూసఫ్ ,స్థానిక వివేకానంద యూత్ అసోసియేషన్ కమిటీ నాయకులు శ్రీనివాస్, ముప్పిడి మహేష్, బోనగిరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

నడికూడ, మార్చి 4 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. మండలంలోని నర్సక్కప ల్లి, కౌకొండ, సర్వాపుర్ గ్రామాలలో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మలహాల రావు,

పార్టీ మండల మహిళ అధ్యక్షులు భోగం కమల, మండల సమన్వయ కమిటీ సభ్యులు చాడ తిరుపతి రెడ్డి, పర్నెం మల్లారెడ్డి, పెద్దబోయిన రవీం దర్, ఈర్ల చిన్ని, గోల్కొండ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు.....



శంకరపట్నం మార్చి 04 వుదయం ప్రతినిధి శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామానికి చెందిన రాణవేని సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు.ఈ విషయం తెలుసుకున్న చిన్నప్పటి మిత్రులు,2003-04 వరకు పదో తరగతి కలసి చదువుకున్న మిత్రులు స్నేహానికి గుర్తుగా రూ.26,500 ఆర్థికసాయం అందించి గొప్ప స్నేహితులుగా చాటుకున్నారు.చనిపోయిన మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందించి అండగా నిలిచి తమ కుటుంబాన్ని ఓదార్చి. మిత్రుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవం


మక్తల్, మార్చి04(వుదయం ప్రతినిధి): భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నారాయణపేటలో సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు సంఘటితంగా వున్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. రైతుల సమస్యలపై భారతీయ కిసాన్ సంఘ్ నిరంతరం పోరాడుతుందని, రైతులకు సలహాలు, సూచనలు ఇస్తామని చెప్పారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఒక్క ఓటు సాధించిన అభ్యర్థి

నల్లగొండ, మార్చి04(వుదయం ప్రతినిధి): నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో ఆసక్తికర ఘటన జరిగింది. 19 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన ఈ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి చలిక చంద్రశేఖర్ కు కేవలం ఒక్క ఓటు వచ్చింది. ఇదే అభ్యర్థి మెదక్-ఆదిలాబాద్-కరీంనగర్-నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ లోనూ బరిలోకి దిగగా, 6 ఓట్లు సాధించారు. హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి, కొమురయ్య ఎమ్మెల్సీలుగా గెలిచారు.

# జిన్నారం మండలంలో నీటి దందాపై చర్యలు

ఆందోల్, మార్చి04(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మండల పరిధిలోని కొర్లకుంట, కిష్టయపల్లి, కాజిపల్లి, మంత్రి కుంట, గడ్డపోతారం గ్రామాల శివారు నుంచి అక్రమంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తున్న విషయం పై అధికారులు చర్యలు చేపట్టారు. తహశీల్దార్ బిక్షపతి ఆదేశాల మేరకు ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ ఆయా గ్రామాల్లోని నీటి తరలింపు కేంద్రాలను సందర్శించారు.

# బిజినెస్






## ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లలో ఇన్వెస్టర్లకు లాభాలు..!

ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు అంటే PSU లు ఎల్లప్పుడూ ఆకర్షణీయమైన పెట్టుబడి అవకాశాలుగా పరిగణిస్తారు. ఎందుకంటే అవి స్థిరత్వం, డివిడెండ్ల ద్వారా క్రమం తప్పకుండా ఆదాయం వంటి అనేక మంచి అంశాలను కలిగి ఉంటాయి. ఈ కంపెనీలలో ప్రభుత్వం కనీసం 51 శాతం వాటాను కలిగి ఉంది. ఇది పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత పెంచుతుంది. ఇక్కడ మనం 100 శాతం స్కోరు ఉన్న మూడు పీఎస్‌యూ స్టాక్‌ల గురించి తెలుసుకుందాం. ఇది పియోట్రోస్కీ స్కోర్. ఇది పెట్టుబడిదారులకు కంపెనీ ఆర్థిక స్థితి గురించి తెలుసుకోవడానికి సహాయపడే సాధనం. ఈ స్కోరు 0-9 మధ్య ఇస్తారు. 9 అంటే కంపెనీ ఆర్థిక పరిస్థితి బాగానే ఉందని అర్థం. 7 నుండి 9 మధ్య స్కోరు ఉన్న మూడు PSU స్టాక్‌ల పేర్లు చూద్దాం. ప్రత్యేకత ఏమిటంటే వాటి ధర రూ.100 కంటే తక్కువ. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర: దీని షేరు ధర రూ.47 వద్ద ఉంది. సోమవారం ఒక రోజు ముందు ఇది 1.2% లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.34,319.7 కోట్లు. ప్రెసిడెంట్ బహిరంగంగా 79.6% వాటాను కలిగి ఉన్న కొన్ని స్టాక్‌లలో ఇది ఒకటి. దీని పియోట్రోస్కీ స్కోరు 7: 2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం దాదాపు 19.4% పెరిగి రూ. 2,943.6 కోట్లకు చేరుకుంది. నికర లాభం 36% పెరిగి రూ.1,406.7 కోట్లకు చేరుకుంది. ఎన్‌బిసిసి (ఇండియా) లిమిటెడ్: దీని షేరు ధర రూ.74.5 వద్ద ఉంది. సోమవారం ఒక రోజు ముందు రోజు ఇది 2.2% పెరిగింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.19,883 కోట్లు. ఇందులో ప్రభుత్వ ఆధీనంలో ఉండే షేర్లు రాష్ట్రపతి పేరుపై వాటా 61.75% కలిగి ఉంటుంది. దీని పియోట్రోస్కీ స్కోరు 8: 2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 16.6% పెరిగి రూ.2,827 కోట్లకు చేరుకుంది. నికర లాభం 24.6% పెరిగి రూ.142 కోట్లకు చేరుకుంది. NBCC (ఇండియా) లిమిటెడ్ అనేది భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని నవరత్న సంస్థ. ఇది ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలలో పనిచేస్తుంది.

## ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం

ఈ నగరం మీడియా, టెక్నాలజీ, ఫ్యాషన్, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్‌లలో కూడా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ఇక్కడ సాంకేతిక పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఈ నగరంలో తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి. ఫ్యాషన్ పరిశ్రమలో దాదాపు 180,000 మంది పనిచేస్తున్నారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అమెరికా ఆధిపత్యం చెలాయించింది. మనం టాప్ 10 జాబితాను పరిశీలిస్తే, వారిలో తొమ్మిది మంది అమెరికాకు చెందినవారు. కానీ ప్రపంచంలోని అత్యంత ధనవంతులు ఏ నగరంలో నివసిస్తున్నారో మీకు తెలుసా? ఆ నగరమే న్యూయార్క్. ఈ అమెరికన్ నగరం 2024 హెన్లీ అండ్ పార్టనర్స్ జాబితాలో ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం అనే బిరుదును మరోసారి పొందింది. ఈ నగరంలో 349,500 మంది మిలియనీర్లు, 675 మంది సెంట్-మిలియనీర్లు (కనీసం %వి%100 మిలియన్ల సంపద ఉన్న వ్యక్తులు), 60 మంది బిలియనీర్లు ఉన్నారు. అందుకే దీనిని ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం అని పిలుస్తారు. ప్రపంచంలోని 50 ధనిక నగరాల జాబితాలో 11 నగరాలు అమెరికా నుండి ఉన్నాయి. 2023 సంవత్సరంలో, న్యూయార్క్ ఆర్థిక వ్యవస్థ దాదాపు %వి%1 ట్రిలియన్లు. అమెరికన్ స్టాక్ మార్కెట్ వాల్ స్ట్రీట్ ఈ నగరంలో ఉండటం వల్ల దీనిని అమెరికా ఆర్థిక రాజధాని అని కూడా పిలుస్తారు. న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు NASDAQ ప్రపంచంలోనే అతిపెద్ద స్టాక్ మార్కెట్లు. సెక్యూరిటీల పరిశ్రమ ఒక్కటే 181,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది



మరియు బిలియన్ల డాలర్ల పన్నులను చెల్లిస్తుంది. ప్రపంచంలోని అనేక ప్రముఖ ఆర్థిక సంస్థల ప్రధాన కార్యాలయాలు కూడా ఇక్కడే ఉన్నాయి. వీటిలో జేపీ మోర్గాన్ చేజ్, సిటీ గ్రూప్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ సాచ్స్ ఉన్నాయి. ఈ నగరం మీడియా, టెక్నాలజీ, ఫ్యాషన్, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్‌లలో కూడా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ఇక్కడ సాంకేతిక పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఈ నగరంలో తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి. ఫ్యాషన్ పరిశ్రమలో దాదాపు 180,000 మంది పనిచేస్తున్నారు. ది న్యూయార్క్ టైమ్స్, NBC, కొండే నాస్ట్ వంటి ప్రధాన మీడియా సంస్థలు కూడా ఇక్కడి నుండి పనిచేస్తాయి. న్యూయార్క్‌లో ఇల్లు కొనడం అంత సులభం కాదు. ఇక్కడి స్థిరాస్తి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనది. నగరంలోని ఫిఫ్త్ అవెన్యూ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన షాపింగ్ వీధిగా పరిగణిస్తారు. ఇక్కడ ఇంటి అద్దె కూడా అమెరికాలోనే అత్యధికం.

## భారత్‌లో టెస్లా మొదటి షోరూమ్ ఇక్కడే..


ఎలోన్ మస్క్ నేతృత్వంలోని ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఇండియాలోకి అడుగుపెట్టడానికి చాలా సమయం పట్టింది. భారతదేశంలో కార్యాచరణ ప్రయత్నాలను వేగవంతం చేసిన




తర్వాత ఆటోమేకర్ ఇప్పుడు భారతదేశంలో తన మొదటి షోరూమ్‌ను ప్రారంభించడానికి ఒప్పందాన్ని ఖరారు చేసింది. ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది. ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు (చదరపు అడుగుకు రూ.900)గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణే వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్‌ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్‌ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన మార్కెట్‌లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది.

## తులం బంగారం ధర


### లక్ష దాటుతుందా..?



బంగారం, వెండి ధరలను మీరు మీ ఇంటి నుంచే తెలుసుకోవచ్చు. స్థానిక పన్నులు, ఇతర పన్నులు దీనికి జోడిస్తారు. అందువల్ల, ధర నగరం నుండి నగరానికి మారుతూ ఉంటుంది. ధరలను ఇండియన్ బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ ప్రకటిస్తుంది. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. గత పదేళ్లుగా చూసుకుంటే ధరలు గణనీయంగా పెరిగాయి. ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, కేంద్ర బ్యాంకు విధానాలు, పెట్టుబడిదారుల మనోభావాలలో మార్పులు వంటి అంశాలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి. 2011లో దాదాపు రూ. 25,000 ఉన్న బంగారం ధర.. ఇప్పుడు దాదాపు రూ. 86,000పైగా చేరుకుంది. ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటానికి బంగారం సహాయపడుతుందని ఇన్వెస్టర్లు విశ్వసిస్తున్నారు. 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 25,000 నుండి రూ. 50,000కి చేరుకోవడానికి 9 సంవత్సరాలు పట్టింది. ఇలాగే రూ. 50,000 నుండి రూ. 75,000కి చేరుకోవడానికి కేవలం రెండు సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు, బంగారం వేగంగా రూ. 86,000 (10 గ్రాములకు) మించి పెరుగుతోంది. ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ తగ్గడం %-% ద్రవ్యోల్బణం పెరిగితే, రూపాయి బలహీనపడినప్పుడు, బంగారం ధర పెరుగుతుంది. బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు. కేంద్ర బ్యాంకులలో పెరుగుతున్న బంగారు నిల్వలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా అనేక దేశాల కేంద్ర బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుతున్నాయి. స్టాక్ మార్కెట్ అస్థిరత.. ఈక్విటీ మార్కెట్‌లో అధిక అనిశ్చితి ఉంటే, పెట్టుబడిదారులు బంగారంపై ఎక్కువ దృష్టి పెడతారు. అయితే ఈ ఏడాదిలో తులం బంగారం ధర రూ.1 లక్షల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుత బంగారం ధర రూ. 84,300. రూ. 1,00,000 చేరుకోవడానికి, 13.5% పెరుగుదల అవసరం. ప్రస్తుత ప్రపంచ ట్రెండ్‌ను బట్టి ఇది సాధ్యమే.

## ఓలా ఎలక్ట్రిక్‌లో వెయ్యి మందిపై వేటు..!

ద్విచక్ర విద్యుత్ వాహనాల తయారీ దారు ఓలా ఎలక్ట్రిక్ మరోమారు ఉద్యో గులపై వేటుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ దఫా వెయ్యి మంది సిబ్బందికి ఉద్వాసన పలుకనుందని బ్లూమ్‌బర్గ్ ఓ నివేదికలో వెల్లడించింది. ఇందులో శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఉద్వాసనలు ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది నవంబర్‌లోనూ 500



మందిని రోడ్డున పడేసింది. కాగా.. ఇటీవల కంపెనీకి నష్టాలు పెరగడంతో పొదుపు చర్యలకు దిగుతోంది. ఉద్వాసనలపై మళ్లీ వార్తలు రావడంతో ఆ కంపెనీ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాలను చవిచూసింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని రూ.376 కోట్ల నష్టాలతో పోల్చితే మరింత పెరిగాయి. విద్యుత్ వాహన రంగంలో పెరుగు తున్న పోటీ.. మరోవైపు ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సర్వీసు లోపాలను సరిదిద్దుకునేందుకు ఇటీవల భారీ మొత్తంలో వ్యయాలు చేయడం ఆ కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌పై మరింత ఒత్తిడిని పెంచాయి. విస్తరణలో భాగంగా తన స్టోర్లను 800 నుంచి ఏకంగా 4,000కు పెంచేసింది. కొన్ని నెలలుగా ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో తన బ్రాండ్ గుర్తింపును కోల్పోయే పరిస్థితి చోటు చేసుకుంది. ముఖ్యంగా అమ్మకాల తర్వాత సర్వీసింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి భారీగా ఫిర్యాదులు చేస్తున్నారు. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ వచ్చాయి. వీటిపై జాతీ య వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 10వేలకు పైనే ఫిర్యాదులు రావడంతో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విస్తరణ, కొత్త సర్వీసు సెంటర్లపై దృష్టి పెట్టింది. ఇదే క్రమంలో వ్యయాలు పెరిగాయి. దీంతో పొదుపు చర్యల్లో భాగంగా వేలాది మంది ఉద్యోగులకు ఎసరు పెడుతోందని తెలుస్తోంది.

## రిలయన్స్, టాటా మోటార్స్ షేర్లు డీలా

దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. ట్రంప్ టారీఫ్ దెబ్బలకు తోడు భారత మార్కెట్లు, ఆర్థిక వ్యవస్థల్లో ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో విదేశీ సంస్థాగత మదుపర్లు తమ పెట్టుబడులను తరలించుకుపోతున్నారు. ఈ పరిణామాలతో రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్ సహా దాదాపు 1100 స్టాక్స్ ఏడాది పైగా కనిష్టానికి పడిపోవడం మార్కెట్ల తీవ్ర ప్రతికూల పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. ఎఫ్ఐఐల విక్రయాలకు తోడు దేశీయంగా జిడిపి అంచనాలు పడిపోవడం, రూపాయి విలువపై ఒత్తిడి తదితర పరిణామాలు దలాల్ స్ట్రీట్‌ను ప్రభావితం చేస్తోన్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం సెషన్‌లోనూ అమ్మకాల పరంపర కొనసాగింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్, అదానీ పోర్ట్స్ తదితర షేర్ల ఒత్తిడితో బిఎస్ఇ సెన్సెక్స్ ఓ దశలో 73వేల దిగువకు జారుకుంది. 112 పాయింట్ల నష్టంతో 73,085కి పడిపోయింది. ఇంట్రాడేలో 73,650-72,785 మధ్య కదలాడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 5 పాయింట్లు తగ్గి 22,119 వద్ద ముగిసింది. దీంతో ఎన్ఎస్ఇ వరుసగా తొమ్మిదో సెషన్‌లోనూ నష్టాలు చవి చూసినట్లయ్యింది. గడిచిన ఐదు నెలల్లో విదేశీ మదుపర్లు రూ.3 లక్షల కోట్ల పైగా విలువ చేసే ఈక్విటీను విక్రయించారు. సెన్సెక్స్-30లో రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి ఇండియా, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌యుఎల్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్ తదితర స్టాక్స్ అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు అల్ట్రాటెక్ సిమెంట్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, లార్సెన్ అండ్ టర్బో, ఎస్‌బిఐ తదితర స్టాక్స్ లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ దాదాపు 15 నెలల కనిష్టానికి పడిపోయింది. సోమవారం సెషన్‌లో ఓ దశలో 3 శాతం పతనమై రూ.1,161.40 కనిష్టానికి దిగజారింది. తుదకు



2.17 శాతం నష్టంతో రూ.1,174 వద్ద ముగిసింది. ఈ స్టాక్ ఫిబ్రవరి 10 నుంచి ఇప్పటి వరకు దాదాపు పది శాతం నష్టపోయింది. ఈ సూచీ 2023 నవంబర్ 13 నాటి కనిష్ట స్థాయి వద్ద ట్రేడింగ్ అవుతోంది. టాటా మోటార్స్, ఆసియన్ పెయింట్స్, ఎస్‌బిఐ, హెచ్‌యుఎల్, టైటన్, డిమార్ట్, డాక్టర్ రెడ్డీస్, యెస్ బ్యాంక్, బ్రిటానియా తదితర షేర్లు 52 వారాల కనిష్ట స్థాయిని తాకాయి.

# జాతీయం – అంతర్జాతీయం

## రైతు సమావేశం నుంచి ముఖ్యమంత్రి మాన్ వాకౌట్



రైతు సంఘాల సమస్యలపై చర్చించడానికి సోమవారం పంజాబ్ ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసినా, మధ్యలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్ అర్ధంతరంగా వాకౌట్ చేయడంతో ఎలాంటి చర్చలు లేకుండానే అర్ధంతరంగా ముగిసింది. , సంయుక్త్ కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)తోపాటు అనుబంధ రైతు సంఘాల సమస్యలపై చర్చించి, వాటిని పరిష్కరించాలన్న లక్షంతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశానికి రైతు ప్రతినిధులను ఆహ్వానించింది. అలాగే ఎస్‌కెఎం నేతృత్వంలో మార్చి 5న తలపెట్టిన రైతుల ఆందోళనను రద్దు చేయించాలన్న ప్రయత్నంలో భాగమే ఈ సమావేశం. అయితే ముఖ్యమంత్రి భగవంత్ మాన్ రైతుల డిమాండ్లు వినకుండా మధ్యలోనే వెళ్లి పోవడం విమర్శలకు దారి తీసింది. తాము చేసిన డిమాండ్లను పట్టించుకోకుండా మార్చి 5న తాము చేపట్టాలనుకున్న ఆందోళనను రద్దు చేయాలని మాత్రమే ముఖ్యమంత్రి ఒత్తిడి చేశారని ఎస్‌కెఎం నాయకులు ఆరోపించారు. తమ డిమాండ్ల పూర్తి జాబితా అసలు ముఖ్యమంత్రి మాన్ పట్టించుకోలేదని , సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారని బీకేయు ఏక్తా ఉగ్రహాన్ అధ్యక్షుడు జోగీందర్ సింగ్ వెల్లడించారు. తమ 18 డిమాండ్లలో కేవలం 8 డిమాండ్లను మాత్రమే ముఖ్యమంత్రి ముందుంచామని మరో ఎస్‌కెఎం నాయకుడు బల్బీర్ సింగ్ రాజేవాల్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం 6.15 నిమిషాలకు ముగిసిపోయింది. రోడ్లను అడ్డగించి ఆందోళనలు చేపట్టవద్దని, దీనివల్ల రాష్ట్ర ప్రయోజనాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందని తాను రైతు నాయకులను అభ్యర్థించానని ముఖ్యమంత్రి భగవంత్ మాన్ వెల్లడించారు. అయితే సమావేశం నుంచి రైతు నాయకులు ఆగ్రహంగా బయటకు వచ్చి తాము అనుకున్న ప్రకారం మార్చి 5న ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## అమెరికాకు రుణపడి వున్నాం ! జెలెన్‌స్కీ వీడియో సందేశం



కీవ్ : రష్యాతో ఇన్నాళ్లుగా సాగిస్తున్న యుద్ధంలో తమకు అన్ని విధాలా మద్దతునిచ్చినందుకు అమెరికాకు రుణపడి వున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సోమవారం వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. 'ఆఫ్‌కోర్స్%ా% అమెరికా ప్రాధాన్యతను అర్థం చేసుకున్నాం. ఇన్నాళ్లుగా మాకు అందిన తోడ్పాటుకు మేం చాలా కృతజ్ఞులై వున్నాం." అని ఆయన అందులో పేర్కొన్నారు. శుక్రవారం వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీసులో ట్రంప్‌తో భేటీ సందర్భంగా ఇరువురు మధ్య అనూహ్యమైన రీతిలో ఘర్షణ జరిగిన నేపథ్యంలో ఈ వీడియో పోస్ట్ విడుదల చేశారు. ఒవల్ ఆఫీసులో తలెత్తిన అసాధారణ పరిస్థితుల నేపథ్యంలో యూరప్ నుండి తాము స్పష్టమైన మద్దతును కోరుకుంటున్నామని జెలెన్‌స్కీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. " నిజమైన శాంతి నెలకొనాలంటే మాకు నిజమైన భద్రతా హామీలు కావాలి. ప్రధాన అంశమైన దీనిపై అందరూ సమైక్యంగానే వున్నారు. మొత్తంగా యూరప్ ఖండమంతా ఒకే వైఖరితో వుంది." అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అమెరికాతో ఖనిజాల ఒప్పందం కుదుర్చుకోవడానికి ఉక్రెయిన్ సిద్ధంగా వుందని జెలెన్‌స్కీ ఆదివారం బ్రిటన్ మీడియాతో చెప్పారు. సంబంధిత పక్షాలు సిద్ధంగా వుంటే ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని చెప్పారు. లండన్‌లో ఆదివారం బ్రిటన్ ప్రధానితో సమావేశానంతరం హడావిడిగా రాత్రి పొద్దుపోయిన తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ విషయం ప్రకటించారు. ఆదివారం నాటి సదస్సులో యూరప్ మిత్రులందరూ జెలెన్‌స్కీకి మద్దతు ప్రకటించారు. భద్రతపై మరింత ఖర్చు పెట్టేందుకు పలువురు నేతలు అంగీకరించారు. ఈ ఖనిజ ఒప్పందం కుదిరినట్లైతే ఉక్రెయిన్‌లో యుద్ధానికి స్వస్తి చెప్పే దిశగా ఒక అడుగు ముందుకు పడినట్లవుతుంది. గతంలో ఏదైతే జరిగిందో అది కొనసాగించాలన్నది మా విధానం, ఈ విషయంలో మేం నిర్మాణాత్మకంగానే వున్నామని చెప్పారు. రష్యాతో యుద్ధం విరమింపజేసేందుకు ఒప్పందం కుదరడంలో సాయపడిననట్లైతే అమెరికాకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలన్నది ప్రతిపాదన.

# టారిఫ్‌ల ఆందోళన వేళ ..

## గోయల్ ఆకస్మిక అమెరికా పర్యటన



న్యూఢిల్లీ : భారత్‌పై పరస్పర సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే . ఈ నేపథ్యంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ సోమవారం తన కార్యక్రమాలన్నిటనీ రద్దు చేసుకొని ఆకస్మికంగా అమెరికాకు బయలుదేరారు. మే 8 వరకు ఆయన అక్కడే ఉండి అమెరికా అధికారులతో అత్యవసర వాణిజ్య చర్చలు జరిపే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రతిపాదించిన సుంకాల గురించి ఆ దేశాన్ని స్పష్టత కోరడం. వాటివల్ల దేశంపై పడే ప్రభావాన్ని అంచనా వేయడం వంటి విషయాలతో సహా సుంకాల తగ్గింపు , ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపర్చడానికి రూపొందించిన వాణిజ్య ఒప్పందంపై చర్చలు వంటి వాటిపై కేంద్ర మంత్రి దృష్టి పెట్టినట్టు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. " భారత్ ఆటోమొబైల్స్, రసాయనాలు వంటి పారిశ్రామిక వస్తువులపై సుంకాలను తగ్గించడానికి అమెరికాతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉంది. అయితే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గించాలని అమెరికా చేస్తున్న ఒత్తిడికి ఏమాత్రం లొంగేందుకు సిద్ధంగా లేదు. ఎందుకంటే వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ సుంకాలను తగ్గిస్తే దేశం లోని రైతులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నట్టు పలు నివేదికలు పేర్కొంటున్నాయి.

" అని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా, ఇరు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి భారత్ ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. హైఎండ్ మోటార్ సైకిళ్లపై సుంకాలు 50 శాతం నుంచి 30 శాతానికి తగ్గించింది. బోర్బన్ విస్కీ టారిఫ్‌లను 150 శాతం నుంచి 100 శాతానికి తగ్గించింది. ఇతర టారిఫ్‌లను సమీక్షిస్తామని, ఇంధన దిగుమతులను పెంచడానికి చర్యలు తీసుకుంటామని కేంద్రం తెలిపింది. అమెరికా నుంచి మరిన్ని రక్షణ పరికరాలను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. అమెరికా భారత్‌పై విధించే పరస్పర టారిఫ్‌ల వల్ల భారత దేశానికి సంవత్సరానికి 7 బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లుతుందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక సైతం వెల్లడించింది. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల అమెరికా పర్యటనలో ఇరు దేశాధినేతలు దౌత్య, వాణిజ్య, రక్షణ సంబంధాలపై చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని ప్రధాని నరేంద్రమోడీతో స్వయంగా ట్రంప్ చెప్పారు. అమెరికా నుంచి చేసుకొనే దిగుమతులపై భారత్ అత్యధిక పన్నులు వేస్తోందని, ఇకపై తామూ అదే రీతిలో వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు.

## రష్యాపై సైబర్ దాడులకు తాత్కాలిక విరామం



వాషింగ్టన్ : రష్యాపై సైబర్ దాడులకు విరామం ఇవ్వాల్సిందిగా అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ ఆదేశించారు. మాస్కోకు వ్యతిరేకంగా అమెరికా కార్యకలాపాలను మొత్తంగా పున: సమీక్షించే ప్రక్రియలో భాగంగా ఈ ఆదేశాలు జారీ అయ్యాయని భావిస్తున్నారు. ఎంతకాలం ఈ విరామం కొనసాగుతుందనేది స్పష్టం కాలేదు. భద్రతా కారణాల రీత్యా సైబర్ నిఘా ప్రణాళికలపై లేదా కార్యకలాపాలపై వ్యాఖ్యానించేది లేదని రక్షణ శాఖ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య ఒక నెల రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందానికి ఫ్రాన్స్, బ్రిటన్‌లు ప్రతిపాదించాయని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ తెలిపారు. ఫ్రాన్స్ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయం వెల్లడించారు. ఈ ఒప్పందంలో భాగంగా వైమానిక, సముద్ర జలాల, ఇంధన సదుపాయాలకు సంబంధించి కాల్పుల విరమణ అమలు జరుగుతుందని కానీ తొలి దశలో భూతల పోరాటాన్ని ఇందులో చేర్చలేమని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే వారాల్లో ఉక్రెయిన్ గడ్డపై యురోపియన్ బలగాలు వుండబోవని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ రెండో దశలో మాత్రమే యురోపియన్ పదాతి బలగాలు ఉక్రెయిన్‌లో మోహరించబడతాయని తెలిపార

## ఐటీ రూల్స్‌పై పిల్.. కేంద్రానికి సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : ఐటీ నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. దీనిపై ఆరు వారాల్లోగా స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు పంపింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్స్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నుంచి సమాచారాన్ని తొలగించడానికి ముందు వాటిని రూపొందించిన కంటెంట్ క్రియేటర్లకు నోటీసు ఇవ్వాలని సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్ అనే సంస్థ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది ఇందిరాజైసింగ్ వాదనలు వినిపిస్తూ , సామాజిక మాధ్యమాల నుంచి సమాచారాన్ని తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, ఆ పోస్టు చేసిన వ్యక్తికి నోటీసులివ్వాల్సి అవసరం ఉందని అన్నారు. అలా చేయకపోవడం సహజ న్యాయసూత్రాలను ఉల్లంఘించడమే అని ఆమె వాదించారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం మాట్లాడుతూ ప్రముఖ వ్యక్తులు ఎవరైనా సోషల్ మీడియాల్లో ఏదైనా సమాచారాన్ని పోస్ట్ చేస్తే, దానిని తొలగించే ముందు వారికి నోటీసులు జారీ చేసి , వాదనలు వినాల్సిందిగా భావిస్తున్నట్టు వెల్లడించింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ , ఆరు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

## అల్హాబాదియాకు సుప్రీంలో ఊరట.. ప్రసారాలకు అనుమతి



న్యూఢిల్లీ : 'ఇండియాస్ గాట్ లాటెండ్' వేదికగా, వివాదాస్పద వ్యాఖ్యలతో తీవ్ర దుమారం రేపిన యూట్యూబర్ రణ్‌వీర్‌అల్హాబాదియాకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. సోషల్ మీడియాలో ఫాడ్‌కాస్ట్‌లు, షోలు పునః ప్రారంభించేందుకు ఆయనకు అనుమతి ఇచ్చింది. ఇదే సమయంలో పాడ్‌కాస్ట్ ప్రసారాలు నైతిక ప్రమాణాలకు లోబడి ఉండేలా చూసుకోవాలని , అన్ని వయసుల వారు చూసేలా ఉండాలని షరతులు విధించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు కూడా పరిమితులున్నాయని, అసభ్య పదజాలం వాడటం మంచిది కాదని, మందలించింది. సంజయ్ రైనా యూట్యూబ్ షోలో తల్లితండ్రులు, శృంగారంపై అల్హాబాదియా ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడం, పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు కావడంతో ఆయన క్షమాపణ చెప్పారు. తనపై వేర్వేరు చోట్ల నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఒకే చోట చేర్చేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీం కోర్టును ఆశ్రయించారు.దీనిపై ఇటీవల విచారణ సందర్భంగా అహ్లాబాదియాను తీవ్రంగా మందలించిన సుప్రీం ధర్మాసనం ఆయన పాడ్‌కాస్ట్ ప్రసారాలను ఆపేయాలని ఆదేశించింది. అయితే తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకూ అరెస్టు నుంచి ఆయనకు రక్షణ కల్పించింది. ఇదిలా ఉండగా, తన షోలు ప్రదర్శించరాదనే ఆంక్షలను సడలించాలని, తన వద్ద 280 మంది ఉద్యోగులకు ఇదే ఉపాధి అని అల్హాబాదియా మరో పిటిషన్‌లో సుప్రీం కోర్టును కోరారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం పాడ్‌కాస్ట్‌ను రద్దు చేయాలన్న ప్రాసిక్యూషన్ వాదనను తిరస్కరించింది. దానిని పునః ప్రారంభించేందుకు యూట్యూబర్‌కు అనుమతి ఇచ్చింది. గౌహతిలో నమోదైన కేసులో దర్యాప్తునకు హాజరు కావాలని కూడా ధర్మాసనం ఆదేశించింది.

## పుతిన్ కంటే అక్రమ వలసదారులతోనే ముప్పు




వాషింగ్టన్ : రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అక్రమ వలసదారుల తోనే ముప్పు ఎక్కువని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు ట్రూత్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. "మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన పనిలేదు. మనదేశం లోకి ప్రవేశించే రేప్ గ్యాంగ్స్, డ్రగ్ లార్డ్, హంతకులు, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిపైనే ఎక్కువగా దృష్టి సారించాలి. అప్పుడే మనకు ఐరోపా లాంటి పరిస్థితి ఉండదు " అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో కేవలం 8326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడ్డారని ట్రంప్ పేర్కొన్నారు. జోబైడెన్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశం లోకి మూడు లక్షల మంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సీబీపీ విడుదల చేసిన నివేదికలను ఉటంకించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్టు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్ట విరుద్ధంగా దేశం లోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ ప్రకటనను పలు వార్తా సంస్థలు తప్పు పట్టాయి. ఆయన చూపిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దుయ్యబట్టాయి.

అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్టు పేర్కొంది. ట్రంప్ అధికారం లోకి వచ్చిన మొదటివారంలో 7287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్టు ఈ సంఖ్యలో గణనీయమైన తగ్గుదల అనటం నిజం కాదని, కేవలం 65 శాతం మాత్రమే తగ్గాయని తెలియజేసింది.

## యుఎఇలో భారత మహిళకు ఉరిశిక్ష

అబుదాబి : యుఎఇలో భారత మహిళ షెహజాది ఖాన్‌కు ఉరిశిక్ష అమలైంది. ఆమె సంరక్షణలో ఉన్న చిన్నారి మృతి కేసులో హత్య అభియోగాలు నమోదుకావడంతో ఉత్తర్‌ప్రదేశ్‌లోని బాందా జిల్లాకు చెందిన షెహజాదికి యుఎఇ ప్రభుత్వం మరణశిక్ష విధించింది. షెహజాదిని రక్షించాలంటూ ఆమె కుటుంబం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఫిబ్రవరి 15నే ఈ శిక్ష అమలైంది. ఈ విషయాన్ని ఢిల్లీ హైకోర్టుకు కేంద్ర విదేశాంగ శాఖ తాజాగా తెలియజేసింది. ఉత్తరప్రదేశ్‌లోని బాందా జిల్లా గోయ్రా ముగ్లి గ్రామానికి చెందిన షెహజాదికి ఉజైర్ అనే వ్యక్తి యుఎఇలో జీవితం బాగుంటుందని అక్కడకు తీసుకువెళ్తానని 2021లో ఆశ పెట్టాడు. ఆమెను ఉజైర్ ఆగ్రాలోని తమ బంధువులైన ఫైజ్, నాడియా దంపతులకు విక్రయించగా, వారు అబుదాబీకి తీసుకెళ్లారు. ఈ వ్యవహారం కోర్టుకు చేరడంతో ఫైజ్-నాడియా దంపతులపై మానవ అక్రమ రవాణా కేసు నమోదు చేశారు. అదే సమయంలో వారిబిడ్డ బాగోగులు షెహజాదినే చూస్తోంది. ఆ బిడ్డ చనిపోవడంతో.. ఆ దంపతులు ఆమెపై హత్య ఆరోపణలు మోపారు. ఔషధాల విషయంలో ఆ దంపతులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే చిన్నారి ప్రాణాలు పోయినట్లు షెహజాది తెలిపింది. కానీ, కోర్టు మాత్రం ఆమెకు మరణశిక్షను విధించింది.

## జ్యుడీషియల్ సర్వీస్‌కు అంధత్వం అడ్డు కాదు



న్యూఢిల్లీ : దృష్టి లోపం ఉన్న అభ్యర్థులకు జ్యుడీషియల్ సర్వీస్‌ల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎలాంటి అడ్డంకులు ఉండరాదని సుప్రీం కోర్టు ధర్మాసనం సోమవారం సంచలనాత్మకమైన తీర్పు వెల్లడించింది. కొన్ని రాష్ట్రాల్లో అలాంటి అభ్యర్థులకు జ్యుడీషియల్ సర్వీస్‌లో ఉద్యోగాలు కల్పించడం లేదని పేర్కొంటూ దాఖలైన ఆరు పిటిషన్లపై జస్టిస్ జెబి పార్ధివాలా, జస్టిస్ ఆర్. మ హదేవన్‌తో కూడిన ధర్మాసనం గత ఏడాది డిసెంబర్ 3న తీర్పు రిజర్వు చేసింది. దీనిపై జస్టిస్ మహదేవన్ మాట్లాడుతూ అలాంటి దృష్టి లోపం ఉన్న అభ్యర్థులపై జ్యుడిషియల్ సర్వీస్‌లో ఉద్యోగాలు కల్పించే విషయంలో ఎలాంటి వివక్ష చూపించరాదని స్పష్టం చేశారు. వారిని ఆయా జ్యుడిషియల్ సర్వీసులో కలుపుకోవడానికి తగినట్టుగా ఆ యా రాష్ట్రాలు తగిన చర్యలు తీసుకోవాలని సూ చించారు. దివ్యాంగులు ఎవరైనా సరే అభ్యర్థులు గా ఉన్నప్పుడు వారికి ఎలాంటి అడ్డంకులు ఉండబోవని చెప్పారు. దృష్టి లోపం లేదా మాంద్యం ఉన్న వారిని జ్యుడీషియల్ సర్వీస్‌లో తీసుకోవడానికి వీలులేదని మధ్యప్రదేశ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (రిక్రూట్ మెంట్ అండ్ కండిషన్స్ ఆఫ్ సర్వీసెస్ ) రూల్స్ 1994ని సుప్రీం కోర్టు తోసిపుచ్చింది.

ఈ తీర్పు వల్ల దివ్యాంగులు ఎవరైనా ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో పాల్గొంటే జ్యుడీషియల్ సర్వీస్ లోకి అనుమతించడానికి వీలవుతుంది. వారు ఇతరత్రా అర్హులైతే వారిని ఉద్యోగాల ఖాళీల్లో నియమించవచ్చని తీర్పులో వెల్లడించారు.

## కాగ్ నివేదికలపై బిజెపి, ఆప్ వాగ్వాదం

ఢిల్లీలో ప్రజారోగ్య మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన కాగ్ నివేదికపై సోమవారం చర్చలో అధికార బిజెపి, ఆప్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. కొత్తగా ఏర్పాటైన ఢిల్లీ శాసనసభ మొదటి సెషన్ చివరి రోజు ఆ పరిణామం సంభవించింది. స్పీకర్ విజేందర్ గుప్తా మార్షల్స్ సాయంతో ముగ్గురు ప్రతిపక్ష ఎంఎల్‌ఎలను బయటకు పంపించారు. ముఖ్యమంత్రి రేఖా గుప్తా మాట్లాడుతున్న సమయంలో ఆప్ ఎంఎల్ఎ జర్నైయిల్ సింగ్ ఢిల్లీ మహిళలకు రూ. 2500 చెల్లిస్తామన్న బిజెపి వాగ్దానంపై నినాదాలు చేసినప్పుడు స్పీకర్ మార్షల్స్ సాయంతో ఆయనకు బయటకు పంపించారు. ఆ తరువాత ప్రతిపక్ష నాయకురాలు ఆతిశీ సహా తక్కిన ఆప్ ఎంఎల్‌ఎలు వాకౌట్ చేశారు. అంతకు ముందు స్పీకర్ చర్చ సమయంలో 'పార్లమెంటరీ విరుద్ధ' భాష వాడినందుకు ఆప్ ఎంఎల్‌ఎలు అనిల్ ఝా, కుల్దీప్ కుమార్‌లను మార్షల్స్ సాయంతో బయటకు పంపించారు. మార్షల్స్ సాయంతో పంపివేసిన, సస్పెండైన ఏ సభ్యుడైనా వెంటనే అసెంబ్లీ ప్రాంగణంలో నుంచి వెళ్లిపోవలసి ఉంటుందని గుప్తా ఆ తరువాత 'పిటిఐ'తో చెప్పారు. అటువంటి ఏ సభ్యుడైనా అసెంబ్లీ ప్రాంగణంలో నుంచి వెళ్లిపోకపోతే, సెషన్ తక్కిన కాలానికి ఆటోమేటిక్‌గా సస్పెండ్ అవుతారని గుప్తా తెలిపారు. ఢిల్లీలో ప్రజారోగ్య మౌలిక వసతుల కల్పన, ఆరోగ్య సేవల నిర్వహణకు సంబంధించిన కాగ్ నివేదికను ఫిబ్రవరి 28న అసెంబ్లీకి సమర్పించారు. ఆప్ పది సంవత్సరాల పాలన కింద ఢిల్లీలో ఆరోగ్య సేవల పరిస్థితిపై ఆప్‌ను ముఖ్యమంత్రి తూర్పారబట్టారు.

## ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలి కాల్పుల్లో ఇద్దరు పాలస్తీనియన్ల మృతి

గాజా : కాల్పుల విరమణ ఒప్పందం రెండో దశలోకి ప్రవేశించడానికి నిరాకరించడం ద్వారా ఇజ్రాయిల్ మళ్లీ గాజాలో పరిస్థితులు మొదటకు తీసుకురావాలని ప్రయత్నిస్తోందని హమాస్ విమర్శించింది. మొదటి కాల్పుల విరమణ ఒప్పందాన్నే పొడిగించాలని కోరింది. ఒప్పందాన్ని కుదుర్చుకునేలా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుపై ఒత్తిడి తీసుకురావాల్సిందిగా అంతర్జాతీయ సమాజాన్ని కోరింది. ఇజ్రాయిల్ సాగించే దుశ్చర్యలకు అంతర్జాతీయ దేశాలు మౌనం పాటిస్తున్నాయని, దీనివల్ల ప్రపంచ దేశాల భద్రత, సుస్థిరత ప్రమాదంలో పడతాయని హమాస్ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో కూడా జాతి నిర్మూలన యుద్ధం పునరుద్ధరించాలని ఇజ్రాయిల్ చూస్తోందని విమర్శించారు. కొత్త కాల్పుల విరమణ ప్రతిపాదనను అంగీకరించేలా హమాస్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గాజాలోకి మానవతా సాయాన్ని వెళ్లనివ్వకుండా ఇజ్రాయిల్ ఆపేసింది. ఈ చర్యకు ప్రపంచవ్యాప్తంగా ఖండనలు వెల్లువెత్తాయి. ఈ చర్య మానవతా సహాయ చట్టం, కాల్పుల విరమణ ఒప్పంద నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని ఈజిప్ట్, ఖతార్, జోర్డాన్, టర్కీ విమర్శించాయి. ఇటువంటి చర్యలు గాజాలో శాశ్వత శాంతి స్థాపనకు జరిగే యత్నాలను తీవ్రంగా దెబ్బ తీస్తాయని టర్కీ ఒక ప్రకటనలో పేర్కొంది. గాజాలోకి రావాల్సిన సాయం ఆగిపోయినా, పాలస్తీనియన్లు మాత్రం ఇంకా ఆశతోనే వున్నారు. కాల్పుల విరమణ చర్చలు ముగియలేదని వారు భావిస్తున్నారు. మళ్లీ యుద్ధం తలెత్తదని, దౌత్యం ఫలిస్తుందని, సాయం అందుతుందని వారు ఆశిస్తున్నారు. ప్రస్తుతానికైతే పరిస్థితులు చాలా దారుణంగా వున్నాయని పేర్కొంటున్నారు. దక్షిణ గాజాలో ఇజ్రాయిల్ బలగాలు జరిపిన దాడుల్లో ఇద్దరు పాలస్తీనియన్లు మరణించారు. ముగ్గురు గాయపడ్డారు

# చక్కని ఆరోగ్యం

## 30 రోజులు ఒక ఆరెంజ్ తినండి..!



ఆరెంజ్ ఆరోగ్య ప్రయోజనాలు ఇందులో విటమిన్ సి కావల్సినంతగా ఉంటుంది. ఇది శరీరాన్ని డీటాక్స్ చేసేందుకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. వివిధ రకాల వ్యాధుల్నించి కాపాడుతుంది. బరువు నియంత్రణ వెయిట్ లాస్ ప్రక్రియలో నారిజం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. తాజా పండ్లలో మన ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అలాంటి పండ్లలో నారింజ ఒకటి. నారింజలో ఉండే విటమిన్లు మనల్ని అనేక రకాల ఆరోగ్య సమస్యలు రాకుండా చేస్తాయి. వీటిలో విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు , ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే, ఒక నెల రోజుల పాటు నారింజ క్రమం తప్పకుండా తీసుకుంటే..దాని అద్భుతమైన ప్రయోజనాలను పొందుతారు. 30 రోజుల పాటు నారింజ క్రమం తప్పకుండా తింటే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.ఒక నెల రోజుల పాటు క్రమం తప్పకుండా నారింజ తినటం వల్ల కలిగే ప్రయోజనాలు మీరు ఊహించలేరు. దీంతో చాలా వ్యాధులకు చెక్ పెట్టవచ్చు.రోజుకో ఆరెంజ్ తినటం వల్ల చాలు జలుబు, దగ్గు, సీజనల్ లేదా వైరల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించుకోవచ్చు. ఆరెంజ్ ఆరోగ్య ప్రయోజనాలు ఇందులో విటమిన్ సి కావల్సినంతగా ఉంటుంది. ఇది శరీరాన్ని డీటాక్స్ చేసేందుకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. వివిధ రకాల వ్యాధుల్నించి కాపాడుతుంది. బరువు నియంత్రణ వెయిట్ లాస్ ప్రక్రియలో నారిజం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. అంతేకాదు..రోజుకొక ఆరెంజ్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఆరెంజ్ అనేది పొటాషియం, ఫైబర్‌తో పుష్కలంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రిస్తుంది. చర్మ సంరక్షణలోనూ నారింజ అద్భుతమైన మేలు చేస్తుంది. చర్మానికి సహజసిద్ధంగా నిగారింపును ఇస్తుంది. ముడతలు దూరం చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా చర్మం అంతర్గతంగా ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ ఆరెంజ్ తినడం వల్ల మలబద్ధకం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు దూరమవుతాయి. ఇందులో ఉండే ఫైబర్, నేచురల్ ఎంజైమ్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. నారింజలోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.





### భోజనం తర్వాత

## బెల్లం, నెయ్యి తిని చూడండి..!

ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. సాధారణంగా జీర్ణం కావడానికి భోజనం తర్వాత చాలా మంది సోంపు తింటారు. కానీ భోజనం తర్వాత నెయ్యి, బెల్లం తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని గురించి చాలా తక్కువ మందికి తెలుసు. మన ఆహారం ఆరోగ్యంపై గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. ఆహారం మాత్రమే కాదు, తిన్న తర్వాత మనం తీసుకునే ఆహారం కూడా మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. అందుకే భోజనం తర్వాత కూడా కొందరు కొన్ని ప్రత్యేక పదార్థాలను తింటుంటారు. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. సాధారణంగా జీర్ణం కావడానికి భోజనం తర్వాత చాలా మంది సోంపు తింటారు. కానీ భోజనం తర్వాత నెయ్యి, బెల్లం తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని గురించి చాలా తక్కువ మందికి తెలుసు. ప్రతిరోజూ భోజనం తర్వాత నెయ్యి, బెల్లం తినడం మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది తిన్న తర్వాత ఉబ్బరం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. తిన్న ఆహారం తేలికగా, సౌకర్యవంతంగా అనిపిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు తక్షణ శక్తి లభిస్తుంది. నెయ్యి ఒక ఆరోగ్యకరమైన కొవ్వు, ఇది భోజనం తర్వాత బద్ధకాన్ని నివారిస్తుంది. నెయ్యి, బెల్లం శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడతాయి. భోజనం తర్వాత క్రమం తప్పకుండా నెయ్యి, బెల్లం తీసుకోవడం వల్ల శరీరం లోపలి నుండి శుభ్రపడుతుంది. శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి ఇది మంచి ఎంపిక. నెయ్యి, బెల్లం రెండూ వాటి యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. భోజనం తర్వాత నెయ్యి, బెల్లం తినడం వల్ల కీళ్ల నొప్పులు, కండరాల దృఢత్వం తగ్గుతుంది.

## డయాబెటిస్ వారు బ్లాక్ కాఫీ తాగితే ఏమవుతుంది?


బ్లాక్ కాఫీ ఆరోగ్యానికి హానికరం అని ఒక అపోహ ఉంది.. కానీ అది నిజం కాదు. జిమ్‌కి వెళ్లే ముందు దీన్ని తాగడం వల్ల శక్తి పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాఫీలో కెఫిన్ ఉంటుందని, ఇది జీవక్రియను పెంచుతుందని, శరీర కొవ్వును తగ్గిస్తుందని చాలా మంది నిపుణులు అంటున్నారు. అంతేకాకుండా, ఇది వ్యాయామం చేసేటప్పుడు శక్తిని నిర్వహిస్తుంది. ఇది బరువును కూడా నియంత్రిస్తుందని చెబుతున్నారు. ఈ బ్లాక్ కాఫీని పాలు, చక్కెర కలపకుండా తయారుచేసే ఒక సాధారణ కాఫీ. ఇది వేడి నీటిలో కాఫీ గింజలను మరిగించడం ద్వారా తయారుచేస్తారు. ఇది బలమైన, చేదు రుచిని కలిగి ఉంటుంది. బ్లాక్ కాఫీలో కేలరీలు తక్కువగా ఉంటాయి. జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడానికి లేదా ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇలాంటి డయాబెటిస్ ఉన్నవారు బ్లాక్ కాఫీ తాగడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ కాఫీ తాగడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

బ్లాక్ కాఫీ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాదు.. బ్లాక్ కాఫీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. బ్లాక్ కాఫీలో కెఫిన్ ఉంటుంది. ఇది



ఒక ఉద్దీపన. ఇది శక్తి స్థాయిలను పెంచడానికి అలసటను తగ్గించడానికి సహాయపడుతుంది. కెఫిన్ మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ప్రతిచర్య సమయాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తక్కువ మోతాదులో బ్లాక్ కాఫీ తీసుకోవటం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. బ్లాక్ కాఫీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. బ్లాక్ కాఫీ శారీరక పనితీరును పెంచుతుంది. వ్యాయామం చేసే ముందు బ్లాక్ కాఫీ తాగడం వల్ల పనితీరు మెరుగుపడుతుంది. అధికంగా బ్లాక్ కాఫీ తాగడం వల్ల నిద్రలేమి, ఆందోళన , గుండెల్లో మంట వంటి దుష్ప్రభావాలు కలుగుతాయి. కాబట్టి, మితంగా తీసుకుంటేనే మంచి ఫలితాలు పొందుతారని నిపుణులు చెబుతున్నారు. అలాగే, మీకు డయాబెటిస్ ఉంటే, బ్లాక్ కాఫీ తాగడానికి ముందు మీరు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## కీరదోస వేళాపాళా లేకుండా తినేస్తున్నారా?



వేసవి తాపం నుంచి బయటపడటానికి చాలా మంది చల్లని పానియాలు, కీరదోస వంటి చల్లని ఆహారాలు తీసుకుంటూ ఉంటారు. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. బరువు తగ్గడం నుంచి జీర్ణక్రియను మెరుగుపరచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం వరకు ప్రయోజనకరంగా ఉంటాయి. వేసవిలో కీరదోస ఆహారంలో భాగంగా చాలా మంది తీసుకుంటూ ఉంటారు. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, పోషకాలతో నిండి ఉంటుంది. బరువు తగ్గడం నుంచి జీర్ణక్రియను మెరుగుపరచడం, మంచి చర్మాన్ని నిర్వహించడం వరకు దేనికైనా కీరదోస ప్రయోజనకరంగా ఉంటాయి. కీరదోస తినడం వల్ల తాజాగా అనిపిస్తుంది. అయితే చాలా మంది రోజులో ఏ సమయంలోనైనా కీరదోస తినొచ్చని అనుకుంటారు. అయితే, చాలా మందికి కీరదోస తినడానికి కూడా ఖచ్చితమైన సమయం ఉంటుందనే విషయం తెలియదు. కీరదోస ఎప్పుడు తినడం చాలా ప్రయోజనకరమో ఇక్కడ తెలుసుకుందాం..

కీరదోస డీటాక్స్ గా ఉపయోగించాలనుకుంటే, మీరు ఉదయం ఖాళీ కడుపుతో తినవచ్చు. ఇది కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది. శరీరం నుంచి విషాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. అలాగే, ఇందులో ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుంది. నీటి పరిమాణం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది జీర్ణక్రియను పెంచడానికి సహాయపడుతుంది. కానీ ఖాళీ కడుపుతో ఎక్కువగా కీరదోస తినడం వల్ల కొంతమందిలో గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. మీకు అసిడిటీ సమస్యలు ఉంటే ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినకపోవడమే మంచిది. మధ్యాహ్న భోజనంలో సలాడ్ రూపంలో కీరదోస తినడం మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆహారం త్వరగా జీర్ణం కావడానికి కూడా సహాయపడుతుంది. వేసవిలో కీరదోస శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. మధ్యాహ్నం కీరదోస తినడం వల్ల బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇది కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది. మధ్యాహ్న భోజనంలో దోసకాయ, టమోటా, క్యారెట్ సలాడ్ తయారు చేసి తినవచ్చు. రాత్రిపూట తేలికపాటి భోజనం తినాలనుకుంటే, కీరదోస తినవచ్చు. ఇందులో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. అయితే, రాత్రిపూట కీరదోస ఎక్కువగా తినడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. చల్లని ఆహారాలతో సమస్యలు ఉంటే, రాత్రిపూట కీరదోస తక్కువగా తినడం బెటర్. రాత్రి భోజనం చేసిన వెంటనే దోసకాయలు తినకపోవడమే మంచిది. అది అజీర్ణానికి కారణం కావచ్చు. ఇందులో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. ఇందులో ఉండే ఫైబర్ మలబద్ధకం, గ్యాస్ సమస్యలను తొలగించి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. దోసకాయలలోని యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తాయి. అదనంగా, కీరదోస రక్తపోటును నియంత్రిస్తుంది. ఎందుకంటే ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడతాయి.

## నానబెట్టిన ఖర్జూరాలు తింటే ఈ లాభాలు కలుగుతాయి..

ఖర్జూరం రుచిగా ఉండటమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఎండిన ఖర్జూరంలో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ బి6, రాగి, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఖర్జూరంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిది. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉంటాయి. అయితే, ఎండిన ఖర్జూరం పండును రోజూ నానబెట్టి తినడం ద్వారా చాలా ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ 2 నానబెట్టిన ఖర్జూర పండ్లు తినడం వల్ల ప్రేగు కదలిక సులభతరం అవుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. పాలలో నానబెట్టిన ఖర్జూరం తినడం వల్ల శరీరంలో కాల్షియం పరిమాణం రెట్టింపు అవుతుంది. ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను కూడా దీని ద్వారా నయం చేయవచ్చు. ప్రతిరోజూ 2 నానబెట్టిన ఖర్జూరాలు తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది మరియు పదును పెడుతుంది. మెదడు నరాలలో వాపు తగ్గుతుంది. రోజూ 2 నానబెట్టిన ఖర్జూరాలు తినడం వల్ల బరువు పెరగడంలో సహాయపడుతుంది. శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వు కూడా పెరుగుతుంది. ఖర్జూరంలో ఇనుము ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయిని కూడా పెంచుతుంది. ఖర్జూరాలు సహజ చక్కెరకు ఆరోగ్యకరమైన మూలం. వాటిలో గ్లూకోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్ ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన ఖర్జూర పండ్లను తినడం వల్ల శరీరం రోజంతా చురుగ్గా, శక్తితో నిండి ఉంటుంది. ఖర్జూరాలను నానబెట్టడం వల్ల పోషకాలు సులభంగా అందుతాయి. పిల్లలకు రోజూ నానబెట్టిన ఖర్జూరం ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఒక ఖర్జూరంతో మొదలుపెట్టి.. రోజుకు 2, 3 కూడా ఇవ్వవచ్చు. వీటిని వారికి డైరెక్ట్ గా ఇవ్వచ్చు. లేదా మెత్తగా చేసి పాలల్లో కలిపి ఇవ్వవచ్చు. నానబెట్టిన ఖర్జూరం తినడం వల్ల హానికరమైన కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అధిక రక్తపోటును నియంత్రిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది. గ్యాస్, అసిడిటీ లాంటి సమస్యలను తగ్గిస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుంది. ఖర్జూరంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా మరియు మెరిసేలా ఉంచుతాయి. ఖర్జూరాలు చాలా రుచిగా ఉంటాయి. కాబట్టి చాలామంది వీటిని ఎప్పుడుపడితే అప్పుడే తింటుంటారు. కానీ, సరైన పద్ధతిలో తింటే రెట్టింపు ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని ప్రతిరోజూ రాత్రి 2 లేదా 3 నానబెట్టుకొని తెల్లారి ఉదయం ఖాళీ కడుపుతో తింటే మంచి ఫలితాలు చూడవచ్చని నిపుణులు చెబుతున్నారు.



## ఖాళీ కడుపుతో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

మామిడిలో విటమిన్లు ఎ, ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మానికి మేలు చేస్తాయి. కానీ మామిడికాయ స్వభావం వేడిగా ఉంటుంది. కాబట్టి తినడానికి ముందు నీటిలో నానబెట్టాలి. తద్వారా చర్మ సంబంధిత సమస్యలు ఉండవు. మామిడిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని తొక్కలో ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి కొవ్వును కరిగించేవిగా పనిచేస్తాయి. వేసవి కాలం అంటే మామిడి పండ్ల సీజన్. మామిడి పండ్ల గురించి చెప్పాలంటే.. ముందుగా పచ్చి మామిడి కాయను గుర్తు చేసుకోవాలి.. పచ్చి మామిడి కాయ ముక్కలను ఎర్ర కారం, నల్ల ఉప్పుతో కలిపి తింటే కలిగే మజానే వేరు. ఇప్పటికీ నోటిలో నీళ్ళు ఊరేలా చేస్తుంది. అయితే, పచ్చి మామిడి, పండ్లు కూడా తినడానికి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. అందుకే పండ్లలో రా రాజు 'మామిడి' అని పిలుస్తారు. ఇది చాలా మందికి ఇష్టమైన పండు. మామిడి పండు రుచికరంగా ఉండటమే కాకుండా పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. మామిడి పండ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ మనం తెలుసుకుందాం. మామిడిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పచ్చి మామిడి తినడం వల్ల మంట, అజీర్ణం, విరేచనాలు వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. మామిడిలో పొటాషియం ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. శరీరంలోని ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తుంది.

మామిడిలో విటమిన్ సి ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. మామిడి పండ్లలో క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయపడే ఇతర ఫైటోకెమికల్స్ ఉంటాయి. మామిడిలో బీటా కెరోటిన్ ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మామిడిలో విటమిన్లు ఎ, ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మానికి మేలు చేస్తాయి. కానీ మామిడికాయ స్వభావం వేడిగా ఉంటుంది. కాబట్టి తినడానికి ముందు నీటిలో నానబెట్టాలి. తద్వారా చర్మ సంబంధిత సమస్యలు ఉండవు. మామిడిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని తొక్కలో ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి కొవ్వును కరిగించేవిగా పనిచేస్తాయి.

# సినిమా

## ప్రభాస్, ప్రశాంత్ వర్మ సినిమాలో క్రేజీ హీరోయిన్..

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.





## ఎన్టీఆర్ 'డ్రాగన్' అంచనాలు మీ ఇష్టం..

ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో భారీ బడ్జెట్‌తో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. దీనికి 'డ్రాగన్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇటీవల హైదరాబాద్‌లో 3000 మంది ఆర్టిస్ట్‌లతో షూటింగ్ మొదలుపెట్టారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన యలమంచిలి రవి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దర్శకుడు ఈ చిత్రం కోసం యునీక్ స్క్రిప్ట్ రెడీ చేశారని రవి చెప్పారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఎంత కలెక్ట్ చేస్తుంది అనడానికి స్కై ఈజ్ ద లిమిట్ అని చెప్పి సినిమాపై అంచనాలు పెంచేశారు. "ఇంటర్‌నేషనల్ స్థాయి కథ ఇది. మీరు ఎంత్తైనా ఊహించుకోండి. ఎన్ని అంచనాలైనా పెట్టుకోవచ్చు. అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని రవి శంకర్ అన్నారు. ప్రశాంత్ నీల్ తారక్ కాంబో అనగానే సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇప్పుడు రవి శంకర్ చేసిన వ్యాఖ్యలతో సినిమాపై అంచనాలు రెట్టింపు చేశారు. ఇందులో తారక్ సరసన రుక్మిణీ వసంత్ కథానాయికగా నటించనుంది. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

## తెలుగులో క్రేజీ ఆఫర్ అందుకున్న డ్రాగన్ బ్యూటీ

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ రెస్పాన్స్ తో దూసుకుపోతున్న సినిమా డ్రాగన్. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ సినిమా కయాదు లోహర్ హీరోయిన్. ఈ సినిమాతోపాటు అటు హీరోయిన్ కయాదు లోహర్ సైతం చాలా ఫేమస్ అయ్యింది. ఈ చిత్రంలో డ్రాగన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ ఒక హీరోయిన్ నటించగా.. సెకండ్ హీరోయిన్ గా కయాదు లోహర్ ఎంట్రీ అదిరిపోతుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ అడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి అలరించనుంది. టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ సినిమాలో ఈ బ్యూటీ హీరోయిన్ గా ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. విశ్వక్ సేన్, దర్శకుడు అనుదీప్ కె.వి కాంబోలో రాబోతున్న సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్ గా ఎంపికైందని టాక్ వినిపిస్తుంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఫంకీ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు. ఇటీవల, కయాదు లోహర్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో తెలుగులో మాట్లాడుతున్న వీడియోను షేర్ చేసింది. అదే సమయంలో, అభిమానుల ప్రేమకు ఆయన కృతజ్ఞతలు కూడా తెలిపింది. ఈ వైరల్ వీడియోలో, తాను త్వరలో తెలుగు సినిమాలో నటిస్తున్నా అని తెలిపింది.




## నాని పిలకల లుక్.. మరో డిఫరెంట్ మూవీ

'దసరా' నుంచి రూట్ మార్చిన నాని.. మాస్ సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం 'హిట్ 3' చేస్తున్నాడు. రీసెంట్ గా నాని పుట్టినరోజు టీజర్ రిలీజ్ చేయగా అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు శ్రీకాంత్ ఓదెలతో తీస్తున్న 'ప్యారడైజ్' గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియో ప్రారంభంలోనే బూతులు కూడా ఉంటాయనే వార్నింగ్ ఇచ్చారు. 'ప్యారడైజ్' ప్రపంచం ఎలా ఉండబోతుందనే చూపించేశారు. వీడియో మొత్తంలో ఆ కాకుల రిఫరెన్సులు గట్టిగాన ఉన్నాయి. ఇది కడుపు మండిన కాకుల కథ.. జమానా జమానా కెల్లి నడిచే శవాల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పెంచి పోసిన ఓ జాతి కథ అంటూ సాగే డైలాగ్ ఆకట్టుకుంది. నాని ఫేస్ చూపించలేదు గానీ పిలకలు వేసుకుని, మెడలో చైన్లతో చేతిలో గన్స్ తో చాలా వైవిధ్యంగా ఉన్నాడు. ఇందులో నాని తల్లిపాత్రలో సోనాలి కులకర్ణి అనే సీనియర్ నటి కనిపించబోతుంది. ఒకప్పటి సికింద్రాబాద్ బ్యాక్ డ్రాప్ స్టోరీ ఇది. గ్లింప్స్ చూస్తుంటే బహుశా ఇందులో హీరోయిన్ పాత్ర ఉండకపోవచ్చునిపిస్తుంది. అనిరుధ్ మ్యూజిక్ కూడా డిఫరెంట్ గానే ఉంది. 2026 మార్చి 26న మూవీ థియేటర్లలోకి వస్తుందని ప్రకటించారు.



# ఎకో టూరిజం పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలి

సమ్మక్క, సారలమ్మ జాతర గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండ సురేఖ అధికారులకు సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల సమావేశం నిర్వహించారు. వందల కోట్ల రూపాయల తో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలంటే ఇప్పటినుంచే అధికారులు అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్క్ లను అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో సేద తీరేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా శాఖలకు ఆలయం సమకూరుతుందని తెలిపారు. పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులను ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. దేవాలయాల ద్వారా ప్రజల్లో భక్తి భావన పెరుగుతుంది, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతగా ఉంటుందని తెలిపారు. ప్రజల్లో భక్తి భావన పెంపొందితే క్రమశిక్షణకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ల రూపకల్పనపై మంత్రులు చర్చించారు.

అటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చాం వారు సాగు చేసుకుంటున్నా నేపథ్యంలో అటవీ శాఖ తో సమన్వయం



లేకపోవడం మూలంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్టు గుర్తించాం. గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాల పై చర్చించేందుకు కొద్దిరోజుల్లోనే అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో ఒక సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. పనులు పెద్ద సంఖ్యలో చేపట్టి పచ్చదనాన్ని కాపాడాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. హైదరాబాద్ మహానగరం తో పాటు పరిసరాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభివృద్ధి చేయాలని.. అర్బన్ పార్క్ ల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వం మోసం

-మొదటిపేజీ తరువాయి

అమ్మడానికి టెండర్లు పిలవడం బీజేపీ ప్రభుత్వ దగుల్బాజీ తనానికి నిదర్శనం అన్నారు. నిర్మాణ రంగంలో సిమెంట్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సీసీఐని పునఃప్రారంభించి కార్మికులను ఆదుకోవాలని పదుల సార్లు కేంద్ర మంత్రులను తమ ప్రభుత్వం కోరినా, కనీసం వారు కనికరించకపోవడం ఆదిలాబాద్ ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అన్నారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచిసీసీఐ ఫ్యాక్టరీని పునఃప్రారంభించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందన్నారు కేటీఆర్. సిసిఐ ను తిరిగి ప్రారంభిస్తే ఆదిలాబాద్‌లోని వేలాది మంది యువతకు ఉపాధి దొరుకుతుందన్న ఉద్దేశ్యంతో ప్రధాని మోదీతో పలుమార్లు ఈ విషయంపై నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చర్చలు జరిపారన్నారు. ఇంతేకాదు తానే స్వయంగా కేంద్ర మంత్రులైన నిర్మలా సీతారామన్, మహేంద్రనాథ్ పాండే, పీయూష్ గోయల్‌లను పలుమార్లు కలవడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు కూడా రాశానని గుర్తుచేశారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం లేదా జాయింట్ వెంచర్ రూపంలో సీసీఐ యూనిట్‌ను తిరిగి తెరిచే విషయాన్ని పరిశీలిస్తామని



2016లో అప్పటి కేంద్ర భారీ పరిశ్రమలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మంత్రి అనంత్ గీతే ప్రకటించారని కేటీఆర్ గుర్తుచేశారు. కాని కేంద్రమంత్రి మాటలు నీటి మీది రాతలుగానే మిగిలాయని విమర్శించారు. ఫ్యాక్టరీ పునప్రారంభానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినా.. బీజేపీ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాలేదన్నారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సిర్పూర్ పేపర్ మిల్లును తమ ప్రభుత్వమే తిరిగి ప్రారంభించిందన్న కేటీఆర్, కేంద్రం తలుచుకుంటే సిసిఐ కూడా పునప్రారంభం అయ్యేదన్నారు. ఇక సీసీఐని పునరుద్ధరించాలని ఆదిలాబాద్‌లో వివిధ సంస్థలు, రాజకీయ పార్టీలు చేసిన పోరాటంలో బీఆర్ఎస్ నాయకులు ముందుండి కొట్లాడుతున్నారన్నారు. ఆదిలాబాద్ ప్రజలకు ఆయువుపట్టు లాంటి సిసిఐని తిరిగి ప్రారంభించకుండా ఆ సంస్థ ఆస్తులను వేలం వేసేందుకు సిద్ధమవడం మోడీ ప్రభుత్వ కుటిలత్వానికి పరాకాష్ట అని కేటీఆర్ మండిపడ్డారు.

బీజేపీ మోసపూరిత వైఖరి

2018 ఎన్నికల ప్రచారంలో సీసీఐని తెరుస్తామని హామీ ఇచ్చిన బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్‌గా అమ్మేందుకు ఆన్‌లైన్ టెండర్లు పిలవడం ఆదిలాబాద్ ప్రజలకు చేసిన మోసమేనని కేటీఆర్ ఆరోపించారు. అదిలాబాద్ వచ్చిన ప్రతి సందర్భంలో బిజెపి నాయకులు సీసీఐని తెరిపిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు మర్చిపోయారు అన్నారు. కేంద్ర మంత్రులు అమిత్ షా నుంచి మొదలుకొని హంసరాజ్ గంగారం వరకు ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో లబ్ధి కోసం సిసి ఐ తెరిపిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అప్పనంగా అమ్మివేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని, సంస్థ పరిరక్షణ కోసం పోరాడతామని కేటీఆర్ ప్రకటించారు.

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు..
# తెలంగాణ ప్రభుత్వానికి, ఈసీకి.. సుప్రీం నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

విచారణలో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని ప్రశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకా ?. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి. ఎంత సమయం కావాలో చెప్పండి. ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు'అని బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం తన వాదనలు వినిపించారు. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరిస్తున్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడమంటే రాజ్యాంగమిచ్చిన విధులను నిర్వహించడంలో విఫలమైనట్లేనని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు విచారణను వాయిదా వేసింది.

### గత విచారణలో

గత విచారణ సందర్భంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బీఆర్ఎస్ వాదనలు వినిపించింది. ఈ నేపథ్యంలో రీజనబుల్ టైం ఎంతో చెప్పాలంటూ కోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఇక, తెలంగాణలో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలు తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఇటీవలే స్పీకర్ నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం బాలరాజు సహా పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు.. గత వాదనల్లో.. తెలంగాణ స్పీకర్ (%వశ్రీఖఅర్తుఖ రాజూముఖనివతీ%) తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర




అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తగిన సమయం.. సరైన సమయం.. అంటూ స్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎమ్మెల్యేల పదవీకాలం ముగిసేదాకా ఆగుతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్లపై పూర్తి వాదనలు విన్నాకే 'ఆ సరైన సమయం'పై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్‌కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని తెలిపింది. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనుందా అనే ఆసక్తి నెలకొంది. ఇంతకు ముందు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## ప్రక్షాళన మొదలు

-మొదటిపేజీ తరువాయి

కాట కోరారు. అధికారులు తమ మాట వినడం లేదన్న మరి కొందరు నేతలు.. ఇంకా బీఆర్ఎస్ నేతలే అధికారం చెలాయిస్తున్నారంటూ మరికొంతమంది ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇందిరమ్మ ఇల్లు అయినా తాము చెప్పిన వారికి ఇస్తే గౌరవం ఉంటుందంటూ మీనాక్షి నటరాజన్‌కు పలువురు నేతలు చెప్పారు.

## రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి



-మొదటిపేజీ తరువాయి

పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. తెలంగాణ కొత్త రేషన్ కార్డుల జారీ నేపథ్యంలో అవసరమైన కోటా పెంచాలని సీఎం రేవంత్ కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి ఉత్తమ్, సీఎం.. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయ్యారు. 2014-15కి గాను సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యం బకాయిలు రూ.343.27 కోట్లు విడుదల, సిఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలని కోరారు. కాగా.. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది.

ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రివర్స్ గేర్‌లో ఆర్మూర్ కార్




**నిజామాబాద్ :** ఆ జిల్లా బీఆర్ఎస్‌కి కంచుకోట. కానీ ఇప్పుడు ఆ జిల్లాలో పార్టీ క్యాడర్‌కి ధైర్యం చెప్పే బాస్ కరువయ్యాడట. గత 10 ఏళ్లలో 8 నుంచి 9 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్న గులాబీ పార్టీ పరిస్థితి అక్కడ అంత దయనీయంగా ఎందుకు తయారైంది? ఆ జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఎందుకు ముఖం చాటేస్తున్నారు?. పార్టీ అధినేత ఆదేశాలను సైతం ఎందుకు పట్టించుకోవడం లేదునిజామాబాద్ జిల్లాలో తాజా మాజీ ఎమ్మెల్యేల తీరు పై.. గులాబీ క్యాడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉంటే.. నేతలు నియోజకవర్గానికి ముఖం చాటేస్తుండటం కార్యకర్తలకు మింగుడు పడటం లేదంట. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిస్తే జిల్లాలో సగానికి పైగా నియోజకవర్గాల్లో అసలు ఉలుకు పలుకే ఉండటం లేదంట. బాల్కొండ లో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడపాదడపా నియోజకవర్గంలో పర్యటిస్తూ క్యాడర్‌ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.కామారెడ్డిలో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అయినట్లే అంటున్నారట. బాన్సువాలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అధికార పార్టీలో చేరి కారు టైర్లను పంచర్ చేశారు. దాంతో అక్కడ గులాబీ పార్టీకి లీడర్ లేకుండా పోయాడు. ఆర్మూర్‌లో మొక్కుబడిగా కనిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కేసీఆర్ ఫామౌస్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారంట. బోధన్‌లో మాజీ ఎమ్మెల్యే షకీల్ అయితే ఓడినప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం ముఖం చూడలేదు. షకీల్ దుబాయ్‌కి పరిమితం అవ్వడంతో ఆయన భార్య భార్య అయేషా ఫాతిమా ఇన్చార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే రాజకీయాలకు పూర్తిగా కొత్త అయిన ఆమె క్యాడర్‌ని కపడుకోలేక పోతున్నారు.ఇక నిజామాబాద్ అర్బన్, రూరల్, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గ నేతలు కేటీఆర్ ఆదేశాలను కూడా లైట్ తీసుకున్నారట. ముందుండి నడిపించే నాయకుడు లేక పోవడంతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను కూడా నిర్వహించే దిక్కు లేకుండా పోయిందంట. జామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పార్టీ దాదాపుగా ఖాళీ అయ్యిందట. మొన్నటి వరకు మేయర్‌గా బీఆర్ఎస్ నాయకుడు కొనసాగినప్పుడు అంతో ఇంతో హడావుడి కనిపించేది. అయితే కౌన్సిల్ కాలం చెల్లి మేయర్ పదవీ కాలం అయిపోవడంతో అర్బన్‌లో పార్టీకి లీడర్ లేకుండా పోయాడంట. మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్‌గుప్తా పార్టీని వీడే వారిని బుజ్జగించే ప్రయత్నం కూడా చేయడం లేదంట.నిజామాబాద్ రూరల్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి అనంతరం. నియోజకవర్గం లోనే ఉన్నప్పటికీ.. ఆయన యాక్టివ్‌గా లేకపోవడంతో గులాబీ క్యాడర్ మొత్తం హస్తం గూటికి క్యూ కట్టారట. అధిష్టానం ఇప్పుడు రూరల్ నుంచి కాకుండా గతంలో బాన్సువాడ ఎమ్మెల్యే గా అనుభవం ఉన్న బాజిరెడ్డిని మళ్ళీ వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచే పోటీ చేయాలని చెపుతున్నా.. ఆయన సుముఖంగా లేరన్న ప్రచారం జరుగుతోంది. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ క్యాడర్ని ఉత్సాహపరచడానికి జిల్లాలో పర్యటిస్తున్నా.. నేతలు, వారి సహకారం కరువవ్వడంతో పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టు అన్నట్లు తయారైందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది..

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.